17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
చిత్తూరు | తిరుపతి
గురువారం | 15 ఫిబ్రవరి 2024 | పేజీలు 8

తన 15 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నో మార్పులు
ఓ పక్క టిడిపి పగ్గాలు...
మరోపక్క అనాదుల పాలిట సేవా కార్యక్రమాలు
బీసీలకు రాజ్యాధికార దిశగా అడుగులు
ఎన్నో బీసీ సభలు సమావేశాల్లో ఆయన మార్క్
అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించిన కేసులు పెట్టినా
తలవంచక టిడిపి పార్టీ బలోపేతం చేయడంలో యుద్ధ సైనికులా నిరంతర కృషి

బీసీల పెన్నిధి...

# శంకర్ యాదవ్



ఆయన ఒక సామాన్యుడు. నిత్య సేవా తత్పరుడు.పేదలంటే ప్రాణం. బీసీలు అంటే మరి ఎంతో మక్కువ. యాదవ బిసి కులంలో పుట్టిన చిటి బోయిన శంకర్ యాదవ్ కు చిన్ననాటి నుండే సేవా కార్యక్రమాలు చేయడం అంటే ఎంతో ఇష్టం..తన 15 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నో మార్పులు.. పెద్దల ఆశీస్సులు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను నమ్మి పార్టీలో చేరాడు. మొదటిగా ఈయనను పార్టీ నగర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పార్టీ అధిష్టానం నియమించింది. ఆనాటి నుండి నేటి వరకు ఒకపక్క పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు పనులు చేస్తూ మరోపక్కపార్టీ బలోపేతానికి యుద్ధ సైనికుల్లా పోరాడుతున్నాడు.

(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)

మిగతా 2 లో






శరవేగంగా మారుతున్న సమీకరణాలు
ఇంకా కొలిక్కి రాని అభ్యర్థిత్వం

శ్రీకాళహస్తి టీడీపీ అభ్యర్థిగా

# ఎస్ సి వి నాయుడు ?



(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)
శ్రీకాళహస్తి టిడిపి టికెట్టు రేసులో అనూహ్యంగా శాఖమూరి చెంచు వెంకట సుబ్రమణ్యంనాయుడు (ఎస్సీవీనాయుడు) పేరు తెర మీదకు వచ్చింది. నియోజకవర్గంలో జరుగుతున్న వరస సంఘటనలు నాయు డుకు అనుకూలంగా మారుతున్నట్లు సమాచారం. పంచాయతీ ఉప ఎన్ని కల నటి నుండి చంద్రబాబు అరెస్టు విషయంలో జరిగిన అందోళన కార్యక్రమాలలో సుధీర్ వ్యవహరించిన తీరు మీద పలువురు అధిష్టానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. సుధీర్ వ్యవహార శైలి గురించి పలుమార్లు చంద్రబాబు కూడా హెచ్చరించారు. అయినా, అయన తీరు మారలేదని అంటున్నారు.ఇటీవల నిర్వహించిన ఐవిఆర్ఎస్ సర్వేలో సుధీర్ కు చాలా తక్కువ మంది అనుకూలంగా ఉన్నట్లు తెలిసింది.

మిగతా 3 లో

ఎస్వీ జూకు కొత్తగా నాలుగు బెంగాల్ టైగర్లు



తిరుపతి (అర్బన్) ఫిబ్రవరి14(మేజర్ న్యూస్)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ సూచనల మేరకు కొత్త వంశపు జాతులు పెంపొందించాలి అనే సంకల్పంతో సెంట్రల్ జూ అథారిటీ న్యూఢిల్లీ వారి అనుమతి మేరకు నాలుగు బెంగాల్ టైగర్లను నిన్నటి రోజు మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాలకు తరలించినట్లు జూ క్యూరేటర్ సి.సెల్వం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జంతువుల మార్పిడి పథకం కింద ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నవాబ్ వాజిద్ అలీషా ప్రాణి ఉద్యాన్ నుండి ఒక జత రెండున్నర సంవత్సరాలు మరో జత

కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు 4లో..

విద్యార్థులలో విజ్ఞానశాస్త్ర పరంగా

# వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం అవసరం



జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్

చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:విద్యార్థులలో విజ్ఞానశాస్త్ర పరంగా వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం చాలా అవసరమని, ఉపాధ్యాయులు దీనిని గమనించి విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు.బుధవారం చిత్తూరు పిఈఎస్ పాఠశాలలో జిల్లా స్థాయి ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్. ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, వాటి సాఫల్యతకు ఊత మిచ్చే ఉద్దేశంతో భారత ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇన్స్పైర్ మనక్ అనే పథకాన్ని ప్రతి ఏటా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు.




## భారతీయ కళలను పునరుజ్జీవింపచేసేందుకు టీటీడీ కృషి

సంగీత, నృత్య కళలతో సమాజ వికాసం
టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి
మహతిలో ఘనంగా దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం ప్రారంభం
ఐదు రాష్ట్రాల కళాకారులతో సదస్సులు, సంగీత, నృత్య ప్రదర్శనలు
మాతా రమ్యానంద భారతి అనుగ్రహ భాషణం

(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)
సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా భారతీయ సంప్రదాయ కళలైన సంగీతం, నృత్యం, వాద్యకళలను ప్రోత్సహించేందుకు టీటీడీ ఎంతగానో కృషి చేస్తోందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల మరియు ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాల ఆధ్వర్యంలో కళావైభవం పేరిట మూడు రోజుల దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం తిరుపతి మహతి కళామందిరంలో బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది 2లో..



ఫిబ్రవరి 16న టీటీడీ స్థానికాలయాల్లో రథసప్తమి 2లో..

గంగమ్మను వేడుకోవడం తప్ప
ఆలయ మాజీ చైర్మన్ ఆర్ సి మునికృష్ణ



వివరాలు 8 లో

రైతు బజారులే

## వినియోగదారుల నేస్తాలు



వివరాలు 4 లో

జేఈఈ మెయిన్స్ 2024 లో

## తిరుపతి విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ




వివరాలు 2 లో

మొదటిపేజీతరువాయి....

## భారతీయ కళలను
# పునరుజ్జీవింపచేసేందుకు టీటీడీ కృషి



.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఛైర్మన్ మాట్లాడుతూ సంగీతం, సాహిత్య కళలతోనే మానవ నాగరికత వికసించిందన్నారు. ప్రస్తుతం ఉన్న ఉరుకుల పరుగుల జీవితాల్లో ఒత్తిడి నివారణకు సంగీతం ఎంతగానో దోహదపడుతుందన్నారు. సంగీత, నృత్య కళలను నేర్చుకున్న వారికి ఉపాధి అవకాశాలు తగ్గడంతో ఎక్కువ మంది ఈ కళలను నేర్చుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. ఈ కళలను బతికించుకునేందుకు ప్రజలు ఉపాధి కోసం కాకుండా దైనందిన జీవితంలో ప్రత్యామ్నాయంగా ఉండేలా నేర్చుకోవాలన్నారు. పురాతనమైన ఈ కళలను ప్రోత్సహించేందుకు టీటీడీ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ సంగీత, నృత్య కళాశాల, నాదస్వర, డోలు పాఠశాలను నిర్వహిస్తోందని చెప్పారు. ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఎందరో మహామహులైన కళాకారులను తయారు చేసిందన్నారు. శ్రీ ఘంటసాలకే రాగాలు నేర్పిన శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుతోపాటు నేదునూరి కృష్ణమూర్తి, నూకల చినసత్యనారాయణ లాంటి ఎందరో మహానుభావులు ఈ కళాశాలలో సేవలందించారని కొనియాడారు. ఈ కళలను ప్రచారం చేయడం ద్వారా మన సంస్కృతి పరిఢవిల్లేందుకు ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతా రమ్యానంద భారతి అనుగ్రహ భాషణం చేస్తూ సాక్షాత్తు సరస్వతి దేవి జన్మించిన రోజైన శ్రీ పంచమి నాడు కళల ద్వారా భారతీయ వైభవాన్ని చాటిచెప్పే కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. సరస్వతి అమ్మవారి ద్వారా సంగీతం, నటరాజు ద్వారా నృత్యం ఆవిర్భవించాయని తెలిపారు. టీటీడీ ఎస్వీ సంగీత కళాశాల ఎంతోమంది విద్వాంసులను సమాజానికి అందించిందన్నారు. సమాజంలోని రుగ్మతలను తొలగించి చైతన్యపరచగల శక్తి సంగీత కళకు ఉందని తెలియజేశారు.జేఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ సంగీత, నృత్యకళలు భారతీయతను ప్రతిబింబిస్తాయన్నారు. ప్రాభవం కోల్పోతున్న ఈ కళలను సజీవంగా నిలిపేందుకు ఎస్వీ సంగీత కళాశాల చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కళాశాల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చేలా తీర్చిదిద్దేందుకు పలు చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లేపాక్షి పర్యటన సందర్భంగా సంగీత కళాశాల కళాకారులు, ఎస్వీ వేద వర్సిటీ పండితులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. కళాశాలలో మరిన్ని నూతన కోర్సులు ప్రవేశపెట్టి అభివృద్ధి చేసేందుకు టీటీడీ కృషి చేస్తోందన్నారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ వయొలిన్ విద్వాంసురాలు కుమారి కన్యాకుమారి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి నిపుణులైన కళాకారులు, విద్యార్థులు ఒకే వేదిక పైకి రావడం ఎంతో సంతోషకరమన్నారు. ఆయా రాష్ట్రాల్లోని సంగీత నృత్యరీతులు వేరువేరుగా ఉంటాయని చెప్పారు . అందరూ ఒకేచోట ప్రదర్శించడం ద్వారా కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సంగీత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మొదటిపేజీతరువాయి....

# బీసీల పెన్నిధి... శంకర్ యాదవ్

అంతేకాకుండా స్థానిక సుందరయ్య నగర్ రైల్వే కాలనీ 34వవార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తన వంతు పార్టీకి సహాయ సహకారాలు అందిస్తూ ముందు అడుగులు వేస్తున్నాడు. తిరుపతి రైల్వే కాలనీ సుందరయ్య నగర్ కు చెందిన టిడిపియువ నేత శంకర్ యాదవ్ ఎంబీఏ వరకు చదువుకున్నాడు. 2017లో ఎస్ పునిత తో వివాహం చేసుకున్నాడు. అతనికి ఢిల్లీస్ జయదేవ్ దిష్ తా ముగ్గురు పిల్లలు. నాన్న జయరామయ్య ఓ ఇటుకల వ్యాపారి. అమ్మ లలితమ్మ గృహిణి.టిడిపి యువనేత శంకర్ యాదవ్ ఆకలిగొన్న పేదవాళ్లను అక్కున చేర్చుకునే మనస్వత్వం. సామాన్య పేదవాడు బాధలో ఉన్నాడని తనకు సమాచారం వచ్చిన వెంటనే వారిని ఆర్థికంగా సామాజికంగా ఆదుకునే మొదటి వ్యక్తి శంకర్ యాదవ్. పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేయడంలో ముందుంటాడు. ప్రధానంగా చెప్పుకోవాలంటే అనాధ శవాలకు అంత్యక్రియలు చేయడంలో ఆయన ఆయనకే సాటి. మరోపక్క పార్టీని బలోపేతం చేసుకుంటూ బీసీలకు ఎప్పటికైనా రాజ్యాధికారం సాదించుకోవాలనే పట్టుదలతో నిరంతర కృషి ఆదిశగా అడుగులు వేస్తున్నాడు. ఇందుకోసం ముందుగా బీసీలను ప్రధానంగా యాదవులను ఒక్కటి చేసి ఐకమత్యంతో బీసీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు ఆయన చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరు హర్షిస్తున్నారు. దేశ రాష్ట్రస్థాయిలో పార్టీ తరఫున లేకుంటే బీసీ సంఘాల తరఫున ఎక్కడైనా ఏ ప్రాంతంలోనైనా సభను సమావేశాలు జరుగుతుంటే అందుకు అవసరమైన బీసీ యువతను బీసీ లను తరలించి తన మార్కును చూపిస్తున్నాడు. అయితే అధికారంలో ఉన్న వైసిపి పార్టీ శంకర్ యాదవ్ ను అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టి కేసులు పెట్టిన తలవంచక టిడిపి పార్టీ బలోపేతానికి ఆయన సైనికుల పోరాడుతున్నాడు. మరోపక్క అతనికి ఎటువంటి సంబంధం లేదు కేసుల్లో కూడా అధికార పార్టీ పెద్దలు పోలీస్ కేసులు పెట్టి ఇరికించిన పార్టీ కోసం ప్రాణాలైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారంటే శంకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీకి ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

## ఎస్వీ జూకు కొత్తగా నాలుగు బెంగాల్ టైగర్లు

ఎనిమిదిన్నర సంవత్సరాలు కలిగిన బెంగాల్ టైగర్ లను 13వ తేదీ తిరుపతి జూకు తీసుకురావడం జరిగిందని అన్నారు.మొదటగా వీటిని రెండు వారాల పాటు క్వారన్ టైన్లో ఉంచి, తరువాత సందర్శకులకు చూపించడం జరుగుతుందని తెలిపారు. ఈ నాలుగు ఇంటితో కలిపి జూలో మొత్తం ఏడు బెంగాల్ టైగర్లు ఉన్నట్లు ఆయన వివరించారు. మరిన్ని కొత్త జాతి జంతువులను మరియు కొత్త వంశపు జాతులు తీసుకురావడానికి అలాగే జూ సందర్శకులను ఆకర్షించడానికి ఎస్.వి జూపార్క్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని క్యూరేటర్ సెల్వం స్పష్టం చేశారు.

మొదటిపేజీతరువాయి....

## విద్యార్థులలో విజ్ఞానశాస్త్ర పరంగా వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం అవసరం

ఈ జిల్లా స్థాయి కార్యక్రమం ఈ నెల 14 నుండి 16 వరకు చిత్తూరు పిఈఎస్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 10 నుండి 15 సంవత్సరాల వయసు గల అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో 6 తరగతి నుంచి 10 తరగతులు చదువుతున్న విద్యార్థుల్లో సృజనాత్మకత వినూత్న ఆలోచనలను పెంపొందించడం, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, శాస్త్రీయ ప్రతిభను వెలికి తీసి విద్యార్థుల్ని పరిశోధనల వైపు ఆకర్షితుల్ని చేయడం భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడం ఈ పథకం ముఖ్య లక్ష్యమని తెలిపారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన వారిని జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరచిన వారిని రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో ఎంపిక కాబడిన వారిని జాతీయ స్థాయికి పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈఓ దేవరాజు, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణా రెడ్డి, ఏ డి విజయేంద్ర రావు ,చిత్తూరు డి వై ఈ ఓ చంద్రశేఖర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రమణ, విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ 2024 లో తిరుపతి విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)...

జేఈఈ మెయిన్స్ తొలి విడత విడుదలైన ఫలితాలలో తిరుపతిలోని ఎలన్ కెరియర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రైవేట్ లిమిటెడ్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించినట్లు ఆ సంస్థ సెంటర్ హెడ్ డాక్టర్ దెందుకూరి శ్రీపని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఫలితాల్లో కొండూరు శశిధర్, ఎన్ దీక్షిత, సూరజ్, ఎస్ కామత్, పాలకుర్తి దినేష్ లు 99% శా తం పైగా ఉత్తమ ప్రతిభ సాధించినట్లు చెప్పారు. వీరితోపాటు జ ేఈఈ మెయిన్స్ కి హాజరైన 184 మంది విద్యార్థుల్లో 75 మంది పైబడి విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దెందుకూరి శ్రీ పని ప్రతిభావ ంతులైన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. ఇ ంతటి ఘన విజయానికి కారణమైన తమ అధ్యాపకు బృందాన్ని అడ్మిన్ బృందాన్ని పేరుపేరునా కొనియా డారు. రానున్న జేఈఈ మెయిన్స్ రెండో తమ విద్యార్థులు మ రింత మెరుగైన ప్రతిభను ఘనపరుస్తారని తమ ఆత్మ విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.

# ఫిబ్రవరి 16న టీటీడీ స్థానికాలయాల్లో రథసప్తమి



**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**...టీటీడీ స్థానికాలయాల్లో ఫిబ్రవరి 16వ తేదీ శుక్రవారం రథసప్తమి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం, శ్రీ కోదండరామాలయం, శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం తదితర ఆలయాల్లో రథసప్తమి పర్వదినం నిర్వహిస్తారు.ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ సప్తమినాడు సూర్యజయంతిని పురస్కరించుకొని టీటీడీ స్థానిక ఆలయాల్లో రథసప్తమి ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఆరోజు ఉదయం భానుని తొలిరేఖలు సూర్యప్రభ వాహ నంపై కొలువైన స్వామివారి నుదుటన, నాభి, పాదకమలాలపై ప్రసరించే అద్భుత దృశ్యాన్ని తిలకించడానికి భక్తులు ఎదురుచూస్తుంటారు.

**తిరుచానూరులో**.. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 16న ఉదయం 7.15 నుండి 8.15 గంటల వరకు సూర్యప్రభ వాహనం, ఉదయం 8.45 నుండి 9.45 గంటల వరకు హంస వాహనం, ఉదయం 10.15 నుండి 11.15 గంటల వరకు అశ్వ వాహనం, ఉదయం 11.45 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు గరుడ వాహనంపై విహరించి అమ్మవారు భక్తులను కటాక్షించనున్నారు. మధ్యాహ్నం 1.15 నుండి 2.15 గంటల వరకు చిన్నశేష వాహనం, సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు చంద్రప్రభ వాహనం, రాత్రి 8.30 నుండి 9.30 గంటల వరకు గజ వాహనంపై దర్శనమిస్తారు.

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో ఉదయం 6 నుండి 7 గంటల వరకు స్వామి వారు అశ్వవాహనాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో...**

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి, అమ్మవార్లు సప్తవాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. తెల్లవారుజామున 3 గంటలకు శ్రీచక్రతాళ్వార్‌ను ఊరేగింపుగా శ్రీ కపిలేశ్వరస్వా మిఒవారి ఆలయంలోని ఆళ్వారు తీర్థానికి వేంచేపు చేసి చక్రస్నానం నిర్వహిస్తారు. ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో శ్రీ గోవిందరాజస్వామివారి వాహన సేవలు ప్రారంభమవుతాయి. ఉదయం 8 నుండి 9 గంటల వరకు హంస వాహనం, ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు హనుమంత వాహనం, ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పెద్దశేష వాహనం, మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు ముత్యపుపందిరి వాహనం, మధ్యాహ్నం 2.30 నుండి 3.30 గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు గరుడవాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

**శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో...**

తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఉదయం 7 నుండి 9 గంటల వరకు సూర్యప్రభవాహనం, రాత్రి 7 నుండి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై స్వామి వారు భక్తులకు అభయమిస్తారు.

**శ్రీనివాసమంగాపురంలో...**

శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఉదయం 6 నుండి 7 గంటల వరకు స్వామివారు బంగారు తిరుచ్చిపై భక్తులను అనుగ్రహిస్తారు.

చంద్రగిరిలో... చంద్రగిరిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఉదయం 8 గంటలకు తిరుచ్చిపై స్వామివారి వీధి ఉత్సవం జరుగనుంది.

# శ్రీకాళహస్తి టీడీపీ అభ్యర్థిగా ఎస్ సి వి నాయుడు ?

అలాగే సుధీర్ తల్లి బృందమ్మ, భార్య రుషితా రెడ్డి పేర్లతో కూడా సర్వే జరిగింది. ఈ సర్వేలతో అధిష్టానం ప్రత్యామ్యాయ మార్గాలపై దృష్టిని సారించినట్లు తెలిసింది. దీంతో మళ్ళి ఎస్సివి నాయుడు పేరు తెర మీదకు వచ్చిందని చెపుతున్నారు. రాబిన్ శర్మ సర్వేలో కూడా సుధీర్‌కు అనుకూలంగా లేదని తెలిసింది. నాయుడుకు బలమైన వర్గం ఉంది. నియోజకవర్గంలో అనుచరులు ఉన్నారు. వ్యతిరేకత లేదు. ఈ విషయాలను పరిశీలేస్తే, ఎస్ సివి నాయుడుకు టిక్కెట్టు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

1982లో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన వెంటనే ఎస్సీవీ నాయుడు పార్టీలో చేరారు. అప్పటికే విద్యార్థి, యువజన నాయకుడుగా పేరున్న ఆయన ఎన్టీఆర్ ను శ్రీకాళహస్తి పిలిపించి ఊరేగింపు చేశారు. అయితే టీడీపీలో తగిన గుర్తింపు లేక పోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2004 ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డిపై విజయం సాధించారు. 2009 లో ఆయన చేతిలో ఓడిపోయారు. తరువాత తిరిగి టిడిపిలో చేరారు. 2014 ఎన్నికల్లో గోపాలకృష్ణా రెడ్డికి టికెట్టు ఇచ్చారు. ఆ ఎన్నికల్లో ఆయన టిడిపి అభ్యర్థి విజయానికి కృషి చేశారు. ఎలాంటి పదవులు ఆశించకుండాపార్టీలో కొనసాగారు. గోపాల కృష్ణా రెడ్డి మరణించిన తరువాత 2019లో జరిగిన ఎన్నకల్లో టికెట్టు ఆశించారు. అయితే గోపాల కృష్ణా రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డికి టికెట్టు ఇవ్వడంతో వైసీపీలో చేరి బియ్యం మధుసూదన రెడ్డి గెలుపుకు తోడ్పడ్డారు. అయితే జగన్ మోహన్ రెడ్డి తీరు నచ్చక ఆరు మాసాలు క్రితం టిడిపిలో చేరారు. పదవులు ఆశించకుండా పార్టీ కోసం పనిచేస్తున్నారు. శ్రీకాళహస్తితో సత్యవేడు, వెంకటగిరి, సూళ్లూరుపేట నియోజక వర్గాలలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారు. అయితే శ్రీకాళహస్తి ఇంచార్జి సుధీర్ రెడ్డి పనితీరు బాగలేక పోవడంతో ఎస్సీవీ పేరు తెరమీదకు వచ్చింది. సుధీర్ ను పలు సార్లు చంద్రబాబు మందలించారు. అయినా ఆయన మెరుగు పరచుకో లేదు. ఐ వీ ఆర్ఎస్ లో ఆయనకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. దీనితో ఆయన తల్లి బృందమ్మ, భార్య రిషితా రెడ్డి పేర్లతో ఐ వీ ఆర్ ఎస్ సర్వే చేశారు. వారికి ప్రతికూల ఫలితాలు రావడంతో ప్రత్యామ్నాయ అభ్యర్థిగా ఎస్సీవీ నాయుడు పేరు పరిశీలిస్తున్నారు.ఆయన అయితే వైసిపి అభ్యర్థిపై గెలుపు సులభమని సర్వేలలో వెల్లడి అయినట్టు తెలిసింది. దీనితో చంద్రబాబు ఎస్సీవీ పట్ల సానుకూలంగా ఉన్నారని తెలిసింది. ఆయనకు టికెట్టు ఇస్తే పక్క నియోజక వర్గాలలో కూల ఉపయోగం ఉంటుంది.

## అమర జవాన్లకు జెసిఐ నివాళి



అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**దేశం కోసం పుల్వమా దాడుల్లో ప్రాణాలు కోల్పోయి అమరులైన 40 మంది వీర జవాన్లకు జూనియర్ ఛాంబర్ ఇంటర్ నేషనల్ (జెసిఐ) తిరుపతి శాఖ సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం కపిలతీర్థం అమరజవాన్లు స్థూపంవద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెసిఐ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ బి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువత దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఇండియన్ వెటరన్స్ ఆర్గనైజేషన్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు హెచ్.ఎ.వి పి ఆనంద రెడ్డి మాట్లాడుతూ అప్పటి సంఘటనను గుర్తు చేసుకుంటూ అమర జవాన్ల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణాలను సైతం విడిచిన జవాన్లు సేవలను వెలకట్టలేవిన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కె చంద్రా రెడ్డి, జి వెంకట నాగముని నాయుడు, జె.సి.ఐ తిరుపతి శాఖ అధ్యక్షుడు టి.వై.చైతన్య తేజ్, జోన్ డైరెక్టర్ డా. నూరీ పర్వీన్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసున్నీషా బేగం, గుణశేఖర్, దీలీప్, శంకరయ్య, సయ్యద్ సుముయ్య, నరేంద్ర, స్వాతి పాల్గొన్నారు.

### ఉద్యాన శాఖ ఆద్వర్యంలో
## అవగాహన సదస్సు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**మండలంలోని పొదలపల్లి గ్రామంలో నేడు ఉదయం పది గంటలకు టమాట రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆ శాఖాధికారిణి సంతోషి కుమారి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ ఇనిస్ట్యూషన్ హార్టికల్చర్ రీసెర్చ్ బెంగళూరు నుండి శాస్త్రవేత్తలు హాజరౌతారని, ప్రస్తుతం టమాటో సాగులో గల సమస్యలను గురించి చర్చించి తగిన పరిష్కారం చూపెదరు. కావున టమాట సాగుచేసే రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని హార్టికల్చర్ ఆఫీసర్ తెలియజేశారు.

## సామూహికంగా శాంతియుత నిరసనా కార్యక్రమం



నిరసనలోపాల్గొన్న ఉద్యోగులు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పంచాయతీ రాజ్ శాఖ వారు తమ సమస్యల పరిష్కారము కొంకు తమ శాఖ జే.ఎ.సి పిలుపు మేరకు తమ శాఖ పరిధిలో గల ఉద్యోగస్తులు అందరూ నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చే శారు. ప్రభుత్వం వారు ఎంటనే మా డిమాండ్లను ప రిష్కారం చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మం డల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరులకు బిజెపి నివాళి

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40 మంది భారత జవాన్లు అసువులు భాశారు. వారిని స్మరించుకుంటూ ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా నివాళులర్పిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కపిల్ తీర్థం అమర వీరుల స్థూపం వద్ద బిజెపి నాయకులు కొవ్వొత్తులు వెలిగించి పుష్పాంజలతో నివాళులు అర్పించారు

# శాంతియుతంగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న గాజుల రామమూర్తి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**మండల సర్వసభ్య సమావేశం శాంతియుత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమం మండల పరిషత్ అధ్యక్షులు గాజుల రామ్మూర్తి ఆద్వర్య ంలో జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్.వెంకటేశు ఆద్వర్యంలో శాంతి యుతంగా జరిగినది. ఈ సందర్భముగా గాజుల రా మ్మూర్తి మాట్లాడుతూ త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రా బోతున్న కారణంగా ఏవైనా పనులకు సంబందించి బిల్లులు పెంఢింగ్ లో ఉంటే వెంటనే చేయించుకోవాలని సర్పంచులు,యం.పి.టీసిలు దగ్గరుండి ప్రజలకు తెలియజేయాలని,రానున్న వేసవిదృష్ట్యా మంచినీటి కొరత లేకుండా చూడాలని,ఎక్కడైనా వాటర్ ప్లాంట్లు ఇంకా నీ టిసరఫరా లేకపోతే వెంటనే చర్యలు చేపట్టాలని, హౌసింగ్ కు సంబందించి ఏవైనా బిల్లులు పెండింగ్ ఉంటే వెంటనే చెల్లించాలని,అలాగే ఇంకనూ నిర్మాణాలు చేపట్టని ఇంటి వారితో చర్చించి త్వరితగతిన పూర్తి చే యాలని,నాడు-నేడు పాఠశాలలకు సంబందించి పనులు త్వరగా పూర్తి చేయాలని,ప్రస్తుత ప్రభుత్వం పిల్లల బం గారు భవిష్యత్తుకు ఎన్నోరకాలుగా చేయూత నిస్తుందని,ఎక్కడైనా బోరుబావులు సరిగా పనిచేయక పోతే ,చేతి పంపులు రిపేరు చేయించి రానున్న వేసవిలో నీటి యద్దడి రాకుండా చూడాలని, రైతుభరోసా కేంద్రాల ద్వారా సరైన సమయం లో ఎరువులు,విత్తనాలు సద్విని యోగం చేసుకోవాలని ,జగనన్న సురక్షాకార్యక్రమం ద్వా రా ఆరోగ్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకో వాలని,జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని ఈ నెల తొమ్మిదిన ప్రతి అంగన్ వాడి సెంటర్,పాఠశాలలో ఏర్పా టు చేశామని,రెండవ దశ ఈ నెల పదహారున ఇస్తామని అన్నారు. పాడి పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశామని, గాలికుంటువ్యాధి నిరోదక టీకాలు వే శామని అన్నారు. ఈ కార్యక్రమానికి,రెవిన్యూ సిబ్బంది, ఉపాధి హామి పథకము సిబ్బంది,వెలుగు సిబ్బంది గైరహాజరైనారు. ఈ కార్యక్రమానికి వైస్ యం.పి.పిలు సుధాకర్ రెడ్డి ,నరసింహాయాదవ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్,సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, యం.పి.టి.సి లు,సర్పంచ్ లు ఆయాశాఖ అధికారులు,పాల్గొన్నారు.

## రాప్తాడు సభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న అంజిబాబు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**సిద్ధం భహిరంగ సభ ను జయ ప్రదం చేయండి అని వైకాపా మండలాధ్యక్షులు కూర పర్తి అంజిబాబు పిలుపు నిచ్చాడు. అనంతపురం జిల్లా ,రాప్తాడు లో జరిగే వైకాపా ఎన్నికల శంఖారావం సిద్ధం భహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోంరారు. ప్రతి గ్రామపంచాయతీ నుంచి సర్పంచ్ అధ్యక్షతన పదిమందికి తక్కువ కాకుండా సిద్ధం భహిరంగ సభకు తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో యం.పి.పి గాజుల రామ్మూర్తి,జడ్పిటిసి దామోదర్ రాజు,వైస్ యం.పి.పి లు సుధాకర్ రెడ్డి,న రసింహాయాదవ్,సింగిల్ విండో చైర్మన్ రవిచం ద్రారెడ్డి,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భంరత్,సర్పంచులు. భరత్ వరుణ్,ఓబుల్ రెడ్డి,విజయకుమారి, సోని, కృష్ణారెడ్డి, జయసుధా, యం.పి.టి.సిలు తొండా శ్రీరాములు, మునెమ్మ, రూపా, యస్సి సెల్ అధ్యక్షులు వ రదన గోవిందయ్య, డిష్ సూరి ,రవికుమార్, శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.

### క్రమశిక్షణ విద్యనభ్యసిస్తే
## ఉన్నత స్థాయికి ఎదగవచ్చు



సరస్వతిపూజ దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉ న్నత స్థాయికి ఎదగవచ్చని పాఠశాల యాజమాన్య కమి టీ అధ్యక్షురాలు ద్రాక్షాయిని అన్నారు. కార్వేటి నగరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపా ధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులతో క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థాయికి ఎదగ వచ్చుని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని మనకి మండలానికి మంచి పేరు తీసుకురా వాలన్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఢిల్లీ బాబు, సుప్రస న్న, గురు మూర్తి, ఢిల్లీ బాబు, జ్యోతి మునికృష్ణయ్య, పుష్పలత, ఎల్ల య్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల్లో తల్లి జ్ఞాపకార్థం ఆర్వో ప్లాంట్ గది నిర్మాణం



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**రామచంద్రపురం,మేజర్ న్యూస్...**రామచంద్రాపురం మండలంలోని కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాంశాలలో బుధవారం కమ్మకండ్రిగ మాజీ సర్పంచ్ తమ తల్లి కాకర్ల లక్ష్మమ్మ జ్ఞాపకార్థం సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను ఉప సర్పంచ్ వేణుగోపాల్ తన తండ్రి కాకర్ల లంబోధర నాయుడు చేతులు మీదుగా ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దాహార్తిని తీర్చేందుకు స్వేచ్ఛ మైన నీరు అందించే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తల్లి రుణం తీర్చు అవకాశం దొరికిందని ఈ కార్యక్రమాన్ని తన తండ్రి కాకర్ల లంబోధర నాయుడు చేతులు మీదుగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమిటీ చైర్మన్ బాదూరు బాలయ్య కోరిక మేరకు తల్లి తండ్రుల రుణం తీర్చుకునేందుకు భవిష్యత్తు లో విద్యార్థుల కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం తోపాటు నిరంతరం విద్యార్థుల కోసం సౌకర్యార్థం మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకర్ల కావ్య,ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాణీ భానుకుమార్ రెడ్డి, మండల వైసీపీ కోఆర్డినేటర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, గ్రామస్తులు అర్జున నాయుడు, అబ్బూరి దేవరాజులు నాయుడు, చిరంజీవి నాయుడు,ప్రధానోపాధ్యాయులు ఐ వెంకట్రామయ్య, ఉపాధ్యాయులు కృష్ణార్జునరెడ్డి, శ్రీనివాసులు, రాజశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, విశ్వనాథ రెడ్డి,స్వయంప్రభ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

### గిరిజన నేత శివశంకర్ నాయక్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సెలవు దినం ప్రకటించాలని గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పాలిత్య శివ శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయన మట్లాడుతూ దేశంలోని 15 కోట్ల మంది బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14, 15వ తేదీన అనంతపురం జిల్లా గుత్తి మండలం, సేవాగడ్ నందు అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలకు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, రాజస్థాన్ తో పాటు అనేక రాష్ట్రాల నుంచి భక్తులు పుణ్యక్షేత్రాన్ని దర్శించి పునీతులవుతారని తెలిపారు. ఈ ఏడాది నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాలలో భక్తులందరూ విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి ప్రజలను చైతన్య పరిచి విద్యా, వైద్యం ఆచారాలు, సాంప్రదాయాలకు కీర్తి వెలిగించిన జ్ఞాన జ్యోతిగా ఆదర్శప్రాయమైందన్నారు. సత్యం, ధైర్యం, శ్రద్ధ మానవతవాద క్రమశిక్షణ మూఢనమ్మకాలను వ్యతిరేకంగా పోరాడిన విద్వాంసుడే కాక స్థిర నివాసం లేని బంజారాలను గుర్తించి వారిని తండా రూపంలో సుస్థిరం కల్పించారన్నారు. తన ధర్మ బోధన ద్వారా అతి చిన్న వయసులో ఆయన అమూల్యమైన సందేశాన్ని ఇచ్చి బంజారా జాతి ప్రజలను దశా దిశను చేశారని చెప్పారు. దైవ సన్నిధి చేరిన మహనీయుడు గత 2 దశాబ్దాలుగా భక్తులు ఇచ్చే విరాళంతోనే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారని, అక్కడ భక్తులకి సరైన మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా ప్రభుత్వం జరపాలని, తెలంగాణ రాష్ట్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించారని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా సెలవు దినంగా ప్రకటించి ఐదు కోట్ల రూపాయలు విరాళం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## టిడ్కో గృహాల్లో పెండింగ్ పనులు వేగవంతం చేయండి

### నగర కమీషనర్ డా. జె అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**నగర. పాలక సంస్థ పరిధిలో పూనేపల్లి వద్ద నిర్మించిన టిడ్కో గృహ సముదాయాల్లో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కమిషనర్ టిడ్కో గృహ సముదాయాల్లోని గృహాలను పరిశీలించారు. గృహాల్లో పూర్తయిన పనులను తనిఖీ చేసి, నీటి సరఫరా, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. జరుగుతున్న పనులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ ఉన్న వాటర్ పైప్లైన్, విద్యుదీకరణ పనులను త్వరగా పూర్తి చేయా లన్నారు. గృహ సముదాయం ఆవరణాన్ని శుభ్రం చేయించాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ నీటి శుద్ధి కేంద్రాన్ని పరి శీలించారు. పనులన్నిటిని వారం రోజుల్లో పూర్తి చేయించాలని టిడ్కో ఈఈ వెంకటముని, గుత్తేదారులకు సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, టిడ్కో కన్సల్టెంట్ ధనుంజయ రెడ్డి, గుత్తేదారులు పాల్గొన్నారు.



టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న నగర కమీషనర్ అరుణ



కూరగాయలు కొంటున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

# రైతు బజారులే వినియోగదారుల నేస్తాలు

**- మార్కెట్ యార్డులో రూ.45 లక్షలతో 72 దుకాణాలు ఏర్పాటు**

**- నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలు అందించడమే లక్ష్యం- చంద్రగిరి నియోజకవర్గంలోనే తొలి రైతు బజారు ... తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి**

**తిరుచానూరు (మేజర్ న్యూస్) :** రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వినియోగదారులకు నేరుగా విక్రయించేలా రైతు బజార్లు ఎంతగానో దోహదం చేస్తూ, నిజమైన నేస్తాలుగా మిగిలిపోతాయని తుడా ఛైర్మెన్, చంద్రగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. బుధవారం తిరుచానూరు పరిధిలోని మార్కెట్ యార్డ్ అవరణలో రూ.45 లక్షలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తిరుచానూరు రైతు బజారును ఆయన ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వేడుకగా నిర్వహించారు. ముందుగా మోహిత్ రెడ్డికి ఆ పార్టీ నాయకులు, రైతులు, వ్యాపారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దుకాణాలను ప్రారంభించారు. దుకాణదారుల నుంచి మొదటగా కూరగాయలను మోహిత్ రెడ్డి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచనల మేరకు రైతులు, వినియోగదారుల కోసం రైతు బజారు నిర్మాణానికై చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దాదాపు ఎకరా స్థలంలో రైతు బజారు ఏర్పాటు అభినందనీయం అని కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గంలో మొట్ట మొదటి సారిగా రైతు బజారు నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. తిరుచానూరు రైతు బజారు మోడల్ గా నియోజకవర్గంలో మరిన్ని రైతు బజార్ల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాలకు చెందిన రైతులకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. రైతు బజారు ఏర్పాటుకు గత మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీ విద్య గణపతి నాయుడు చేసిన కృషిని కొనియాడారు. ఈ రైతు బజారును రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజల కోసం భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా తిరుచానూరు రైతు బజారు ఏర్పాటుకు సంకల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, చంద్రగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి జానకి రామ్, మాజీ సర్పంచ్ గణపతి నాయుడు, శ్రీనివాసపురం సర్పంచ్ పద్మ, పద్మావతీ పురం సర్పంచ్ రాజేంద్ర, పార్టీ డివిజన్ అధ్యక్షులు మహి పాల్గొన్నారు.

# నేడు క్షత్రియ భవనంకు భూమి పూజ

**10 కోట్లతో క్షత్రియ కులస్తులకు వసతి నూతన భవనం నిర్మాణం: డాక్టర్ బలరామరాజు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బలరామరాజు

**తిరుపతి ఎడ్యుకేషన్, మే జర్న్యూస్:**శ్రీవారి దర్శ నార్థం సుదూర ప్రాం తాల నుండి తిరుపతికి వి చ్చేసి క్షత్రియ సామాజిక వర్గ ప్రజల సౌక ర్యార్థం తిరుపతిలో రాష్ట్రీయ క్షత్రి య సేవా సంఘం ఆధ్వ ర్యంలో నూ తన వసతి భవనం, ఫంక్షన్ హాల్లో నిర్మిస్తున్నట్లు రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సూరప్ప శివరామరాజు, రాష్ట్ర అధ్య క్షులు డాక్టర్ బలరామరాజు త లిపారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పా టుచేసిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడారు. దేశంలో అన్ని కులాలకు తిరుపతిలో వ సతి భవనాల ఏర్పాటు చేసుకున్నారని, కానీ తమ క్షత్రియ కులస్తు లకు వసతి భవనం లేకపోవడంతో అన్ని రాష్ట్ర పెద్దలు సహకారంతో గురువారం తిరుపతి- బెంగళూరు హైవే లోని తూకివాకం వద్ద 10 కోట్ల రూపాయలతో క్షత్రియ నూతన వసతి భవనం నిర్మాణానికి భూ మి పూజ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ భూ మి పూజ కార్యక్రమానికి మాజీ ఎంపీ డాక్టర్ గోకరాజు గంగరాజు, రీవా యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పి.శ్యామరాజు, విజయనగరం శాసనమండలి సభ్యులు సూర్యనారాయణ రాజు, సిద్ధార్థ గ్రూప్ కళాశాల చైర్మన్ డాక్టర్ అశోక్ రాజుతో పాటు రాష్ట్రంతో పాటు అనేక రాష్ట్రాల నుంచి క్షత్రియ సేవ సంఘం ప్రతినిధులు హాజరవు తారన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయడా నికి తిరుపతి పరిసర ప్రాంతాల క్షత్రియ కులస్తులందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. క్షత్రియ సంఘం ప్రతినిధులు నాగేశ్వర రావు రాజు, వెంకటరాజు, శేఖర్ రాజు, సుకుమార్ రాజు పాల్గొ న్నారు.

## వేద పండితులచే అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసంచేస్తున్న దృశ్యం

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:**వసంత పంచమి సందర్భంగా బుధవారం మండలంలోని దేవళంపేట సమీపంలో ఉన్న సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో చిన్నారులకు వేద పండితులచే అక్షరాభ్యాసం నిర్వహించారు. నూతనంగా పాఠశాలలో చేరిన చిన్నారులకు సాంప్రదాయ బద్ధంగా వేద పండితులచే అక్షరాభ్యాసం కొనసాగడం శుభపరిణామమని ప్రిన్సిపాల్ గుణశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాసం

**చౌడేపల్లి, మేజర్న్యూస్:**వసంత పంచమి సందర్భంగా మండలంలోని షిరిడి సాయి విజయవాణి పాఠశాల నందుఉపాధ్యాయురాలు మౌనిక చేతుల మీదుగా పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భముగా మౌనిక మాట్లాడుతూ వసంత పంచమి అనగా చదువుల తల్లి సరస్వతీ దేవి పుట్టిన రోజని, ఈ రోజున అక్షరాభ్యాసం చేసుకున్న పిల్లలకు ఎల్లవేలలా సరస్వతీ దేవి కటాక్షం లభిస్తుందని,బాగా చదువుకుని వారి గ్రామాలకు, తల్లిదండ్రులకు, దేశానికి మంచిపేరు తెస్తారని ఆవిడ అన్నారు. పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

## జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు



అధికారులతో మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్:** కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో జేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 22న పైనల్ ఎలక్టోరల్ రోల్ పబ్లిష్ చేయడం జరిగిందని, ఓటర్ల జాబితాలో సవరణలు మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలన నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన మేరకు అధికారుల నియామకాలు దాదాపుగా పూర్తి అయ్యా యన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి 1,500 మందికి ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయా లని ఆదేశాలు ఉన్నాయని, దీనికి అను గుణంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సమావేశానికి బీఎస్పీ పార్టీ ప్రతినిధి భాస్కర్, కాంగ్రెస్ ప్రతినిధి భాస్కర్, పరదేశి, సిపిఎం ప్రతినిధి గంగరాజు, వైయస్సార్సీపి ప్రతినిధి ఉదయ కుమార్, టిడిపి ప్రతినిధి ప్రభు తేజ, ఎలెక్షన్ సెక్షన్ సూపరిండెంట్ ప్రసాద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# భూ బకాసురుడు సిద్దుల రవిని అరెస్టు చేయాలి

**అధికారుల నిర్లక్ష్యంతోనే భూ కబ్జా అవతారం.... పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసే వరకు మ పోరాటం ఆగదు**

**ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులు**



మాట్లాడుతున్న పోరాట కమిటీ సభ్యులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** ప్రభుత్వ స్థలాలను తనదని కబ్జాలకు పాల్పడుతూన్న కరకంబాడి గ్రామపంచా యతీకి చెందిన సిగ్గుల రవిని వెంటనే అరెస్ట్ చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని కరకంబాడి ఇళ్ల స్థలాల పోరాట కమిటీ కార్యదర్శి రాజశేఖర్ స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడుతూ అధికారులకు ముడుపులిచ్చి భూ బకాసురుడు అవతారమెత్తిన ఏకంగా ప్రభుత్వానికి చెందిన కొండను తన సొంతంఅని ప్రచారం చేస్తున్నాడని, వాస్తవానికి కరకంబాడి గ్రామ లెక్కదాకల సర్వేనెంబర్ 153/1 లోని గుట్ట ప్రాంతం భూమి ప్రభుత్వా నికి చెందిందన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లు లేని పేదలకు జగనన్న ఇంటి పట్టాలు ఇచ్చి స్థలాలు మాత్రం చూపలేదని, పేదలు ఇళ్ల స్థలాలు దక్కించుకోవడానికి కరకంబాడి గ్రామ పంచాయతీ పరిధిలోని 153/1 సర్వేనెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో పే దలు గత నెల 26 నుండి భూ పోరాటానికి సిద్ధమయ్యా ర న్నారు. పేదలు స్థలాలు ఇవ్వా లని భూ పోరాటం చేస్తుంటే, రెవిన్యూ యంత్రాంగాన్ని తన చేతిలో పెట్టుకుని తాను చేస్తున్న ఆగడాలపై కాకుండా న్యా యబద్ధంగా ఇళ్ల స్థలాల కోసం పోరా టం చేస్తున్న వారిపై రెవెన్యూ అధికా రులు ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇన్నేళ్లుగా సిద్దుల రవి అనే వ్యక్తి ఈ గుట్ట తనదేనని చెప్పుకుంటూ గుట్టలోని మట్టి, రాళ్లను అమ్ముకుని 2000 కోట్లకు పైగా వెనకేసాడన్నారు. తిరుమల కొండల్లో మొదటి కొండగా పేరుగాంచిన ఈ కొండను చదును చేసి తనది అన్నట్టుగా నమ్మించి క్రయవిక్రయాలు చేస్తున్నారన్నారు. సిద్దుల రవి యదేచ్ఛగా భూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోలేదన్నారు. వాస్తవానికి సిద్దుల రవి పై రెవెన్యూ రికార్డుల్లో రెండు ఎక రాల 60 సెంట్లు భూమి మాత్రమే ఉంద న్నారు. 20 ఏళ్లుగా ప్రభుత్వానికి, సిద్దు ల రవికి 153/1లోని భూమిపై వాజ్యం నడిచిందని, సిద్దుల రవి కోర్టుకు సమ ర్పించిన పత్రాలు కల్పించబడినవని గుర్తించిన కోర్టు వారు సిద్దుల రవిపై కేసులు నమోదు చేయాలని సూచించినా అధికారులు ముందడుగు వేయడం లేదన్నారు. దీంతో సిద్దుల రవి నియంత లాగా వ్యవహరిస్తూ పేదలు చేస్తున్న న్యాయమైన భూ పోరాటానికి అవంతరాలు సృష్టిస్తున్నాడని, లేనిపోని తనకు అనుకూలంగా ప్రచారాలు చేసుకుంటున్నాడని అన్నారు. పేదలకు స్థలాలు మంజూరు చేసే వరకు ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఇళ్ల స్థలాల పోరాట కమిటీ కార్యదర్శి సత్యశ్రీ, కమిటీ స భ్యులు సెల్వం, కుమారి, పవిత్ర, పార తి, రుక్కు, మస్తానీ, మస్తాన్ పాల్గొ న్నారు.

**విజయవంతంగా పూర్తయిన**

## ఏకవీర సదన్ భూమి పూజ కార్యక్రమం



భూమిపూజ కార్యక్రమ దృశ్యం

**రామచంద్రపురం,మేజర్ న్యూస్...**ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామి వారి ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా ప్రసిద్ధి గాంచిన శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో, కృష్ణమ్మ తల్లి ఒడిలో , మల్లిఖార్జునుని పాదాల చెంత ఏకవీర సదన్ భవన నిర్మాణానికి భూమిపూజ మహోత్సవాన్ని 14-02-24 తేదీన ఉదయం 9 గం.లకు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం హోమం నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుండి విచ్చేసిన భక్తులకు పూజ్య శ్రీ ప్రతాప్ స్వామి ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏకవీర సదన్ చైర్మన్ రామిరెడ్డి గారు మరియుసభ్యులు పాల్గొన్నారు

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం( మేజర్ న్యూస్)** : కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉద యం ఆలయంలో అబిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, హైదరాబాదుకు చెందిన మహాదేవ శర్మ, వారి కుటుంబ సభ్యులు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికా రి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇ లాంటి కార్యక్రమాలకు ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ భద్రకాళి దేవి మహా కుంభాభిషేక ఉత్సవాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం గ్రామపంచాయతీ గాంధీ నగర్‌లో వైభవంగా శ్రీ భద్రకాళీ దేవి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహా కుంబాభిషేక ఉత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో 14వ తేదీ బుధవారం ఉదయం గణపతి పూజ సకల మండపారాధన, రుత్విక్ వరుణం, అగ్ని ప్రతిష్టాపన గణపతి హెూమం రుద్రాభిషేకం దుర్గ హెూమం నవగ్రహ హెూమం వాస్తు హెూమం సకల పరిహార దేవత హెూమాలు వేదమంత్రాలు నడుమ ఆగమక్తంగా నిర్వహించారు. రిత్వికుల బృందం భద్రకాళి దేవి అమ్మవారికి విశేషంగా పూజలు నిర్వహించారు. శ్రీ భద్రకాళి దేవి అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది మంగళ వాయిద్యాలు నడుమ మేలు తాళాలతో వాయిద్య బృందాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి దీప దీప నైవేద్యాల సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. గణపతి పూజ మండపారాధన సకల దేవత హెూమం, ప్రధానమూర్తికి అభిషేకాన్ని వేదమంత్రాలు నడుమ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ గ్రామస్తులు, తెలుగు దేశం పార్టీ నాయకులు మనోహర్ చౌదరి ఉత్సవాలలో పాల్గొని శ్రీ భద్రకాళీ దేవికి విశేషంగా పూజలు నిర్వహించి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శేఖర్ గుణశేఖర్, గోవిందరాజులు, ప్రభు లక్ష్మణ్ పెరుమాళ్, సేటు, శీను తదితరులు పాల్గొన్నారు.

# మా జీతాలు మాకివ్వండి

### - ఆగిన జీతాలకోసం సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రి శానిటరీ కార్మికులు, సిఐటియు కార్యకర్తల నిరసనలు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న సానిటర్ కార్మికులు గత మూడు నెలలుగా తమకు జీతాలు అందలేదని, మూడు నెలలుగా తమ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయని అదేవిధంగా ప్రభుత్వ జీవో ప్రకారం మా పిఎఫ్ ఖాతాలో కాంట్రాక్టు వారు ప్రావిడెంట్ పండు జమ చేయట్లేదని తమకు నాణ్యమైన పరికరాలు పనిముట్లు యూనిఫామ్ ఇచ్చి తమ సేవను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సత్యవేడు ప్రభుత్వ హాస్పిటల్ వద్ద సిఐటియు కార్యకర్తలతో కలిసి తమ డిమాండ్లను నెరవేర్చాలని నిరసనలు తెలిపి హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు సత్యవేడు డివిజన్ సెక్రెటరీ ఎం రమేష్ మాట్లాడుతూ సత్యవేడు ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటర్ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు అందలేదని తద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని వారికి చేరవలసిన ప్రావిడెంట్ ఫండ్ చేరలేదని వారు సక్రమంగా పనిచేయడానికి నాణ్యమైన పరికరాలు పనిముట్లు లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.వెంటనే ఈ ప్రభుత్వం, హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్, కాంట్రాక్టు వారు స్పందించి వారి సేవలను గుర్తించి ప్రభుత్వ జీవో ప్రకారం ఆగిన మూడు నెలల జీతాలను ప్రావిడెంట్ పండును మరియు వారి డిమాండ్లను పరిష్కరించాలని తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే ప్రజా సంఘాలతో కలిసి ఈ సమస్యను ఉద్యమ స్థాయికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సత్యవేడు శానిటర్ వర్కర్స్ చిలకమ్మా, బ్యూలా, శాంతి, నేత, మిరియమ్మ,దేవా,సోము, సిఐటియు కార్యకర్తలు, యువజన సంఘం నాయకుడు టి. మురళి పాల్గొన్నారు.



# తిరుపతి అర్బన్ మండలం రెవెన్యూ కార్యాలయంలో మిస్స్ అవుతున్న ఫైల్స్ !

- ఏదైనా సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసుకోవాలంటే కాళ్లు అరిగేలా తిరగాల్సిందే..
- కార్యాలయంలో ఓ ఔట్సోర్స్ ఉద్యోగి నిర్లక్ష్యం..
- సచివాలయం సిబ్బంది మా పని మేము చేసాం మాకు సంబంధం లేదు అన్నట్లు వ్యవహారం...

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో దాదాపుగా 50 వార్డులు నగరంలో ఉన్నాయి. అందులో ఏదో ఒక వార్డ్ పరిధిలోని సచివాలయంకు సంబంధించి ప్రతినిత్యం కుల మరణ ఆదాయం ధ్రువీకరణ ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇలా ఏదో ఒక సర్టిఫికెట్ కావాలని సంబంధిత సచివాలయం నుండి తిరుపతి రెవెన్యూ కార్యానికి వస్తుంటాయి. సచివాలయంలో అప్లై చేసుకుని తిరుపతి అర్బన్ రెవెన్యూ కార్యాలయానికి సంబంధిత సచివాలయం ఉద్యోగుస్తుల ద్వారా చేరుతాయి. అంతే, తమ పని తాను చేసేసాం మాకు సంబంధం లేదు అంటూ ఇక సచివాలయం ఉద్యోగస్తులు చేతులు దులుపుకుంటారు. ఆ తరువాత సంబంధిత అర్జీదారులు అప్లికేషన్లు సర్టిఫికెట్లను గురించి అర్బన్ రెవెన్యూ కార్యాలయానికి అర్జీదారులు వెళ్లి అడిగితే వెళ్తే మీ అర్జీలు లేవు మీ అప్లికేషన్ లేవు, అంటూ తిరుపతి అర్బన్ రెవెన్యూ కార్యాలయంలోని ఓ ఔట్సోర్సింగ్ ఉద్యోగిని నిర్లక్ష్యం సమాధానం చెబుతోంది. మరల కొత్తగా సచివాలయాలకు వెళ్లి అప్లికేషన్లు పెట్టుకోండి సర్టిఫికెట్లు ఇస్తాము అంటూ రెవిన్యూ ఆఫీస్ కార్యాలయంలో సిబ్బంది ఉచిత సలహాలు ఇస్తున్నారని అర్జీదారుల నుంచి వినిపిస్తున్న విమర్శలు. ఉదాహరణకు సత్యనారాయణపురం పరిధిలోని ఓ సచివాలయంలో ఓ మహిళ తన ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం అప్లై చేసుకొని మూడు నెలల పైగా అవుతుంది. సంబంధిత సచివాలయంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ కొరకు సంబంధిత అధికారిని అడగ్గా మేము సంతకం చేసి ఎమ్మార్వో ఆఫీస్‌కి ఇచ్చేసాము మాకు సంబంధం లేదంటూ సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యపు సమాధానం. అదే పరిస్థితి తిరుపతి అర్బన్ మండల కార్యాలయంలో జరుగుతోంది. ఫైల్ మిస్ అయిపోయాయి మళ్లీ రెండవసారి దరఖాస్తు చేసుకోండి అంటూ ఉచిత సలహా కూడా ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను ప్రజా అవసరాలకు తీసుకుని వస్తే, సచివాలయం సిబ్బంది తీరు ఈ విధంగా ఉంది. తిరుపతి అర్బన్ రెవెన్యూ మండల కార్యాల యంలో పనిచేసే సిబ్బంది పరిస్థితి ఇలా ఉంది. ప్రధానంగా రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇలా ఫైల్లు మిస్ అవుతున్నాయని అర్జీదారుల నుండి పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపైన ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకొని ఇకనైనా ఫైల్స్ మిస్సింగ్ కాకుండా ఉండేటట్లు చూడాలని అర్జీదారులు బాధితులు కోరుతున్నారు.




# వైసీపీ పాలనలో భరోసా కోల్పోయిన రైతన్న

### - టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాల పథకాల్లో మొదటి రత్నం రైతు భరోసా పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రైతులను దగా చేశారని జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ తెలిపారు. బుధవారం నగరంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ప్రతి రైతుకు రైతు బరోసా పథకం ద్వారా 13,500 రూపాయలు జమ చేస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుండి 7,500 రూపాయలు మాత్రమే జమ చేసి రైతులను మోసం చేశారని, రైతులకు ఉచిత వ్యవసాయ బోర్లు వేయిస్తామని హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి జిల్లాలో ఎంత మంది రైతులకు ఎన్ని గ్రామాలలో ఉచిత బోర్లు వేయించారు. శ్వేత పత్రం విడుదల చేసి మీడియా ద్వారా రైతులకు తెలియజేయాలని తెలుగుదేశం పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. జిల్లాలో అనేక మంది పాల రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఎన్నికల ముందు ప్రతి లీటర్ పాలుకు నాలుగు రూపాయలు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఏ ఒక్క రైతుకు కూడా నాగు పైసలు కూడా చెల్లించలేదని, గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పశువులకు క్షేత్రస్థాయిలో చికిత్స చేయుటకు గోపాలమిత్ర వ్యవస్థను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి జబ్బు చేసినా, పాము కాటు గురైన పశువులకు వెంటనే చికిత్స అందించి రైతులు తమ పశువులను కాపాడుకునేవారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో గోపాల మిత్ర వ్యవస్థను రద్దుచేసి వెటర్నరీ మొబైల్ వాహనాల పేరుతో పశువైద్య వృత్తిలో అనుభవం లేని వారిని నియమించడంతో గ్రామాల్లో జబ్బు చేసిన ప్రమాదానికి గురైన పశువులకు చికిత్స అందకుండా పశువులు చనిపోయి పాల రైతులకు ఆర్థికంగా చితికిపయారన్నారు జగనన్న భూ రక్షా- జగనన్న భూ హక్కు పేరుతో గ్రామాల్లో రీ సర్వ్ చేసిన విధానం వలన వ్యవసాయ రైతు పొలాలు సరిహద్దులు మారిపోవడం కొనుగోలు చేసిన విస్తీర్ణం కంటే తగ్గిపోవడం, ఒక రైతు కొనుగోలు చేసి హక్కుగా అనుభవిస్తున్న భూమిని పక్క రైతు పాసు బుక్కులోకి ఎక్కించడం, వ్యవసాయ పాస్ పుస్తకాలపై ముఖ్యమంత్రి ఫోటోలు వేసుకోవడం, సర్వే నెంబర్లు మారిపోవడం, రైతుల ఫోటోలు మారిపోవడం, ఇలా రైతులకు అనేక భూమి తగాదాలు సృష్టించి గ్రామాల్లో గొడవలు ప్రేరేపించి సమస్యను రైతుల పరిష్కరించుకోలేక రెవెన్యూ కార్యాలయాల చుట్టూ సమస్యలు పరిష్కారం కాలేక వడ్డీలకు అప్పులు చేసి న్యాయస్థానాలను ఆశ్రయించే దుస్థితి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రైతులు ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని, సీఎం జగన్మోహన్ రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటిల్ డీడ్ యాక్ట్ లాంటి నల్ల చట్టాలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని ఈ చట్టం అమల్లోకి వస్తే రైతుల పాలిట శాపంగా మారుతుందని రైతు తమ భూమి పై ఉన్న చట్టపురమైన హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఇదే అదనుగా భావించి భూ కబ్జాదారులు రైతు పొలాలను లాక్కునే అవకాశం ఉందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

## అమర జవాన్లకు ఘన నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పుల్వామా ఘటనలో వీరమరణం పొందిన అమర జవాన్లకు ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ విసడమ్ క్లబ్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బుధవారం తిలక్ రోడ్డుడలోని వెల్లొసిటీ ఐఐటీ అండ్ నీట్ అకాడమీలో రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుల్వామా ఘటనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ విసడమ్ క్లబ్ అధ్యక్షురాలు తహసున్నీషా బేగం, అకాడమీ డైరెక్టర్ వీరశేఖర్, డాక్టర్ నూర్ పర్వీన్, డాక్టర్ సయెద్ సుమయా, ఎం.గుణ శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్వీ శిల్ప కళాశాలలో సరస్వతి పూజ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర శిల్పకళాశాలలో బుధవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు. సర్వ జగత్తుకు జ్ఞానాన్ని ప్రసాదించేవారు చదువుల తల్లి సరస్వతీ దేవి. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో గల శ్రీజ్ఞాన సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నివేదన, మహా మంగళహారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏలకు సూచనలు, సలహాలు



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ ఉదయభారతి గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఏ) లకు, ఆర్ఐ వేణుగోపాల్ సమక్షంలో ప్రత్యేక సూచనలు, సలహాలు అందించారు. మండలంలో రామన్న ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, మట్టి, గ్రావెల్, ఇసుక, అక్రమ తరలింపులు అడుకట్ట వేసేందుకు, తనకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలని స్థానిక తహసిల్దార్ ఉదయభారతి గ్రామ రెవెన్యూ సహాయకులకు సూచించారు.

## కేరళ తరహాలో రుణ ఉపశమనం చట్టం తీసుకురావాలి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రైతులకు కేరళ తరహాలో రుణ ఉపశమనం చట్టం తీసుకురావాలని తిరుపతి జిల్లా వరదయ్యపాలెం సిపిఐ మండల కార్యదర్శి తరుణ్ కుమార్ కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ 16న చేపట్టనున్న భారత్ బంద్ నిర్వహణపై బుధవారం సత్యవేడు సిపిఎం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కూలీలకు 200 రోజులు పని దినాలుగా కల్పించాలన్నారు. రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకాన్ని అమల్లోకి తీసుకురావాలన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని కోరారు. సిఐటియు సత్యవేడు నియోజకవర్గ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనం తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉందన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ సంస్థలకు దారాదత్తం చేయడంలో ప్రభుత్వం ముందుంది అన్నారు. ఈనెల 16వ తేదీన చేపట్టనున్న గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయడానికి అన్ని వర్గాల వారు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రబాబు, మునిచంద్ర, సిఐటియు నాయకురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చైతన్య స్కూల్లో వసంత పంచమి వేడుకలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరిలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్లో వసంత పంచమి పూజను ఘనంగా నిర్వహించారు. సర్వ విద్యలకు ఆధారమైన వాగ్దేవిని హిందువుల చదువుల తల్లిగా ఆరాధిస్తారు. విద్యకు అధిదేవత అయిన సరస్వతి దేవి వసంత పంచమి రోజే జన్మించారని భావిస్తారు. ఈ సందర్భంగా చైతన్య టెక్నో పాఠశాలలో సరస్వతి దేవి జన్మదినాన్ని పురస్కరించుకొని వసంత పంచమి రోజున నూతన అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఆ సరస్వతి దేవి కరుణ కటాక్షాలు ఉండాలని విద్యార్థులందరూ జ్ఞాన రాశులుగా తయారవ్వాలని సరస్వతి దేవికి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏజీఎం సురేష్ అక్షర అభ్యసనం చేసిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జమీల్ బాషా డీన్ విజయ్ కుమార్ ,ప్రైమరి ఇంచార్జ్ యాస్మిన్, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రత్న, ఏవో కిషోర్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## త్వరలో సెట్స్ పైకి 'ఎ ట్రూ లవర్స్' మూవీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రేమ,పెళ్లి తర్వాత వివాహ దాంపత్యం ఎలా సాగుతుందో అనే అంశంపై రూపుదిద్దుకుంటున్న 'ఎ ట్రూ లవర్స్ ' మూవీని త్వరలో సెట్స్‌పైకి తీసుక వస్తున్నట్లు చిత్ర దర్శకుడు గోపి తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొని మాట్లాడారు. ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్, తిరుపతి పరిసర ప్రాంతాలలో చిత్రీకరిస్తున్నామన్నారు. చిన్న తరహా సినిమాలకు నేడు మంచి ఆదరణ లభిస్తోందని, ప్రేక్షకులు ఎ ట్రూ లవర్స్ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మూవీ సంగీత దర్శకులు బిఎం కృష్ణ, నటి మాధవి, యూట్యూబ్‌లు ప్రజ్వల్, డింపుల్ పాల్గొన్నారు.

## అక్క చెల్లెమ్మల అభివృద్ధి బాట... వైఎస్సార్ ఆసరాతో అభివృద్ధి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల నందు మండల అధ్యక్షుడు జనార్దన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్క చెల్లెమ్మలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదుగుదలయే ముఖ్యమని ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న ప్రభుత్వమే వైయస్ఆర్ ప్రభుత్వమని ఆయన తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు నవరత్నాల ద్వారా చెప్పిన విధంగా చేసే గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపిద్దామని సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి అక్క చెల్లెమ్మలు సంతోషంగా ఉండాలన్నదే తమ కర్తవ్యం అని నియోజకవర్గ సమన్వయకర్త విజయ నంద రెడ్డి తెలిపారు. ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మహిళలను పట్టించుకోకుండా గాలికి వదిలేసి ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమని ఆయన తెలిపారు. సర్పంచ్ రజనీకాంత్ మాట్లాడుతూ మహిళలకు పెద్దపీట వేసి ఆర్థికంగా ఎదుగుదల చేసిన ప్రభుత్వము జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని తెలిపారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదుగుదలతో ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని సర్పంచ్ రజనీకాంత్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును జగన్మోహన్ రెడ్డి వేసి గెలిపించాలని మహిళలను కోరారు. వాలంటరీల ద్వారా ఇంటింటికి కార్యక్రమం నిర్వహించి అవ్వ తాతల ముఖాల చిరునవ్వు చూడడాన్ని జగన్మోహన్‌రెడ్డికి ఆశయమని ఆయన తెలిపారు .మహిళలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సమకూర్చడమే ప్రభుత్వ అధ్యయమని ఆయన తెలిపారు. వైసిపి మండల అధ్యక్షులు జనార్ధన్ మాట్లాడుతూ గుడిపాల మండలంలో నాలుగో విడత వైయస్సార్ ఆసరా కన్నుల పండుగగా నిర్వహించారు ఆయన తెలిపారు 961 సంఘాలకు 6 కోట్ల 67 లక్షల 85701 రూపాయలు జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ రమ్య ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు సర్పంచ్ రజినీకాంత్, ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి ఏపిఎం సుధారాణి, సీసీలు సర్పంచ్ మధు రెడ్డి ఎంపిటిసి హరిప్రసాద్ కుప్పిగానే పల్లి సర్పంచ్ మధుసూదన్ రాయల్, సంఘమిత్రాలు, వెలుగు సంఘ సభ్యులు, వైసీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వైఎస్సాఆర్ ఆసరా చెక్కు అందజేస్తున్న ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి

## బాధ్యతలు స్వీకరించిన శ్రీకాళహస్తి డిఎస్పీ ఉమామహేశ్వర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా గుంటూరు వెస్ట్ సబ్ డివిజన్ లో డీఎస్పీగా పని చేస్తున్న బి.ఉమామహేశ్వర్ రెడ్డి బుధవారం శ్రీకాళహస్తి నూతన డీఎస్పీగా భాధ్యతలు స్వీకరించరు. గతంలో ఈయన అనంతపురం జిల్లా సత్యసాయి పుట్టపర్తి జిల్లాలలో ఎస్బిఐ డీఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించి, గుంటూరు వెస్ట్ సబ్ డివిజన్ కు బదిలీ అయి అక్కడ నుండి బదిలీపై శ్రీకాళహస్తి డీఎస్పీగా నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షనే తన ప్రథమ కర్తవ్యం అని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా, చట్ట ప్రకారం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చేస్తాము, త్వరలో జరగనున్న మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలకు కట్టు దిట్టమైన భద్రతను కల్పిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని తెలిపినారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ నరసింహ రావు, టూ టౌన్ సీఐ మల్లికార్జున, రూరల్ రూరల్ సీఐ అజయ్ కుమార్ బి.యన్. కండ్రిగ సీఐ శ్రీ హరి, బి.యన్. కండ్రిగ ఎస్సై నరసింహం, తొట్టంబేడు ఎస్ ఐ రాఘవేంద్ర, ఇతర సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.



14సీటీఆర్36 శ్రీకాళహస్తి నూతన డిఎస్పిగా భారత్ నిర్వహిస్తున్న ఉమామహేశ్వర రెడ్డి

## విద్యారంగంలో నాడు - నేడు పనులు ఓ విప్లవాత్మకమే

**గంగవరం, మేజర్‌న్యూస్:** విద్యారంగంలో నాడు - నేడు పనులు విప్లవాత్మకమేనని ఎంఈఓ లీలారాణీ పేర్కొన్నారు. ఏపీ వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ పలమనేరు డివిజన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 - డైరీలు, కేలండర్‌లు, స్టికర్‌లను అసోసియేషన్ నాయకులతో కలిసి స్థానిక విద్యా వనరుల కేంద్రం నందు బుధవారం ఏంఈఓలు లీలా రాణీ, బాలసుందరం కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లీలా రాణి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు డైరీలో అద్భుతంగా ముద్రించారన్నారు. ఏంఈఓ - 2 బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంభందించిన సర్వీసు విషయాలు ముద్రించడం వలన సంభందిత ఉద్యోగులకు చాలా ఉపయోగకరమన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఎధుర్కొంటున్న సమస్యలు పట్ల నాయకులు ఏంఈఓతో చర్చించారు. జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ మహిళలను ఉద్దేశించే ప్రసంగిస్తున్న ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి తమకు రావలసిన బకాయిలు, పి.ఆర్.సీ.అమలు గురించి ప్రభుత్వంతో పోరాటం చేయడం తప్పులేదు గానీ, బకాయిలు ఇస్తున్న వాటిని కూడా ఇవ్వలేదని దుష్ప్రచారం చేయడం, జిఓలకు వక్రభాష్యం చెప్పడం తగదన్నారు. డిఎస్సీ - 2024 ప్రకటించి వెంటనే ఉద్యోగాలు ఇవ్వడానికి షెడ్యూల్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ కోశాధికారి ఏ.ఆర్.కుమార్, పలమనేరు డివిజన్ వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రోషన్ ఆలీఖాన్, కార్యదర్శిలు సదాశివ వడయార్,రెడ్డి శంకర్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## సరస్వతి శిశు మందిర్‌లో సరస్వతి పూజ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం సమీపంలో ఉన్న సరస్వతీ శిశు మందిర్‌లో బుధవారం మాఘ శుద్ధ వసంత పంచమి నాడు, రేవతి నక్షత్ర లగ్నమును లగ్నమును పురస్కరించుకొని శ్రీ సరస్వతి పూజా కార్యక్రమంలను, పాఠశాల అధ్యక్షులు శ్రీ కొప్పేటి ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నందు నిర్వహించడం జరిగినది. ఈ పాఠశాలను 2023 జూలై 15 న ప్రారంభించినట్లు, ఆనాటి నుండి ఈనాటి వరకు దినదినాభివృద్ధి చెందుతూ ఉన్నది. ఈ పాఠశాలలో విద్యతో పాటు వినయం, చదువుతో పాటు సంస్కారం ప్రధాన లక్ష్యంగా నిర్వహించ బడుచున్నది. కార్పొరేట్ చదువులకు అలవాటు పడిన ప్రస్తుత పరిస్థితుల్లో, వారిని కూడా ఆలోచింపజేసే విధంగా క్రమశిక్షణతో కూడిన నైతిక విలువలతో అత్యంత క్రమబద్ధమైన శిక్షణతో విద్యార్థులకు విద్యను అందిస్తున్న విద్యాసంస్థగా ఈ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలను చెప్పవచ్చును. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యువరాజ్, సభ్యులు జగదీష్, పాఠశాల కమిటీ సభ్యులు మోహన్ శెట్టి, మాలతి, చిరంజీవి రెడ్డి, కుమార్, కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.



## అన్నపూర్ణాదేవి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానానికి అంకురార్పణ

– ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలమైన ఊరందురు గ్రామం అన్నపూర్ణాదేవి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంకి అంకురార్పణ కార్యక్రమాన్ని శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ దేవస్థానం అనుబంధ దేవాలయం వేయిలింగాల కొనలో మార్కండేయ తీర్థం, దుర్గేశ్వర స్వామి ఈ టి సి సెంటర్ శివాలయం, ఊరందురు గ్రామం అన్నపూర్ణాదేవి సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం జీర్ణోద్ధరణ పనులు పూర్తిచేసుకుని రేపు ఉదయం 9 గంటలకు అనుబంధ దేవాలయాలు అన్నిటి కూడా మహా కుంభాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు, ఈ కుంభాభిషేకానికి ప్రతి ఒక్కరు ఈ కుంభాభిషేక కార్యక్రమాన్ని హాజరవాల్సిందిగా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు దేవస్థాన ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి, వేద పండితులు అర్ధగిరి, పరిచారకులు గోవింద్ శర్మ మరియు దేవస్థాన సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


ఆలయాలు అంకురార్పణ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్

## వీఆర్‌ఏల రిలే దీక్షలను జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** గ్రామ రెవెన్యూ సహాయకుల వీఆర్‌ఏలు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 18, 19, 20వ తేదీల్లో విజయవాడ వేదికగా చేపడుతున్న రిలే దీక్షలను జయప్రదం చేయాలని వీఆర్‌ఏల సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో బుధవారం వీఆర్‌ఏల సంఘం నాయకులు సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ కార్యకలాపాలు సాగించడంలో గ్రామ రెవెన్యూ సహాయకులదే కీలక పాత్రనీ, అయితే వారికిచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం అన్యాయమని సుబ్బయ్య వాపోయారు. వీఆర్‌ఏల చేత గొడ్డు చాకిరీ చేయించుకుంటూ వారికి కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వమని కోరితే జగన్ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందంటూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా జగన్ పాదయాత్ర చేసినప్పుడు వీఆర్‌ఏలకిచ్చిన హామీలను సీఎం హోదాలో ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. వెంటనే వీఆర్‌ఏలకు పెండింగ్ బకాయిలను చెల్లించి, కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వీఆర్‌ఏలను రెగ్యులర్ చేయాలని కోరారు. వీఆర్‌ఏల సంఘం నాయకులు చుక్కల కృష్ణయ్య, అంకయ్య, శిరీష, రామ్మూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి.. మీడియాను ఆశ్రయించిన బాధిత రైతు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** తనకు న్యాయం చేయాలని చిత్తూరు రూరల్ మండలం పెరుమాల కండిగకు చెందిన శ్రీనివాసులు నాయుడు అనే రైతు బుధవారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు మీడియాను ఆశ్రయించారు. ఈ సందర్భంగా బాధిత రైతు శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ పెరుమల కండిగ గ్రామంలో తనకు రెండున్నర ఎకరాల పొలం కలదని వ్యవసాయ పనుల నిమిత్తం తన భూమిలో ఏర్పాటు చేసుకున్న పైపు లైన్ను సమీప రైతు ఈశ్వర నాయుడు, హరిజనవాడకు చెందిన సాము ధ్వంసం చేసి సంబంధిత స్థలం తమదని దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వాపోయారు. ఇందులో భాగంగా రెవిన్యూ అధికారులను పలుమార్లు ఆశ్రయించడం జరిగిందని, ఫలితం లేకపోవడంతో కోర్టును ఆశ్రయించడంతో నీటి పైపును ఏర్పాటు చేస్తున్న స్థలం తనకు చెందినదని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఈశ్వర నాయుడు, సాము దౌర్జన్యం చేస్తున్నారని తనకు సంబంధిత రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని కోరారు.


మాట్లాడుతున్న రైతు

## శివయ్య సేవలో జస్టిస్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ రెగ్యులర్ అథారిటీ చైర్మన్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి జస్టిస్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ రెగ్యులర్ అథారిటీ చైర్మన్ సివి నాగార్జున రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేశారు, వారికి దక్షిణం గాలిగోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు. అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఏఈఓ సతీష్ మాలిక్, దేవస్థాన సిబ్బంది టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి వేద పండితులు ఏపీ ట్రాన్స్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత మనందరి బాధ్యత

– డియల్ఎస్ ఏ.డాక్టర్ ఐ.కరుణ కుమార్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రహదారి భద్రతా సూచనలను పాటించడం మనందరి బాధ్యతని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉప రవాణా శాఖ కార్యాలయం నందు డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ యం.గంగ నిరంజన్ రెడ్డి,ఆర్ టి ఓ సునీల్ కుమార్,మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు లతో కలిసి 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా యువతకు వివిధ డ్రైవింగ్ స్కూల్స్ యాజమాన్యం వారికి మోటార్ వాహన చట్టం, రహదారి భద్రత పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజ్యాంగం మనకు చాలా రకాల హక్కులను కల్పించడం జరిగిందని తెలిపారు. డ్రైవింగ్ చేసే ప్రతి వ్యక్తి తన కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని, వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకొని డ్రైవింగ్ చేయడం వల్ల క్షేమంగా ఉంటుందన్నారు. 18 సంవత్సరాలలోపు పిల్లలు వాహనాలను నడపరాదని, డ్రైవింగ్ చేసేటపుడు రోడ్డు నియ నిబంధలను తప్పనిసరిగా పాటించాలన్నారు. డిటిసి ఎం.గంగ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 2024 జనవరి 20 నుండి ఫిబ్రవరి 19 వరకు జిల్లాలో 35 వ జాతీయ రాహదారి భద్రత మాసోత్సవాలు నిర్వస్తారని, అందులో భాగంగా యువశక్తి ద్వారా సామాజిక మార్పు తీసుకు రావడం ముఖ్య ఉద్దేసమన్నారు. ఉప రవాణా శాఖ కార్యాలయం ద్వారా అందించే అన్ని రకాల సేవలు ఆన్ లైన్ ద్వారా అందజేస్తారన్నారు. రావణ శాఖ ద్వారా ప్రజలకు అందించే సేవలు ఎలా ఉన్నాయని, ఏమైనా సమస్యలు ఉన్నాయా, మోటార్ వాహన చట్టంపై ఈరోజు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కలిగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో సునీల్ కుమార్ మాట్లాడుతూ వాహనం నడిపేందుకు అర్హతను తెలిపేది లైసెన్స్ అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ల, లైసెన్సు పొందేందుకు ఏమైనా సమస్యలు ఉంటే పని దినాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల లోపు నేరుగా ఆర్టీవో ను సంప్రదించవచ్చునని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఈరోజు ఎల్ఎల్ఆర్ పొందిన వారికి ఎల్ఎల్ఆర్ పత్రాలను జడ్జి చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, వివిధ డ్రైవింగ్ స్కూల్స్ యాజమాన్యం,పాస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిది సోము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కర్ణాటక మద్యం స్వాధీనం

ఇద్దరు వ్యక్తులు అరెస్ట్.. 15 లక్షల విలువ గల కారు సీజ్

**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్:** చిత్తూరు తాలూకా ఈస్ట్ పోలీస్ స్టేషన్ పోలీసులు లక్ష రూపాయల విలువ గల అక్రమ కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 15 లక్షల రూపాయల విలువ చేసి కారును సీజ్ చేయడం జరిగిందని డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక తాలూకా ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో కర్ణాటక మద్యం అక్రమ రవాణా, అమ్మకం పైన చిత్తూరు జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు ముందుగా రాబడిన రహస్య సమాచారం మేరకు చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ .కుళ్ళాయప్ప చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరెడ్డి క్రైమ్ పార్టి సిబ్బందితో కలసి బుధవారం ఉదయం 6 గంటలకు గంటలకు, చిత్తూరు జిల్లా, చిత్తూరు మండలం, నరిగపల్లి పోస్టు, కన్నికాపురం గ్రామా సమీపం లోని రైల్వేబ్రిడ్జి వద్ద కన్నికాపురం నుండి అనుమానాస్పదంగా వస్తున్న ఒక మహేంద్ర యెక్స్ యు వి కారును అదుపులో తీసుకొని తనిఖీ చేయగా అందులో అక్రమంగా రవాణా చేస్తున్న 28 కేసులు కర్ణాటక మద్యంను గుర్తించి అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు ముద్దుకృష్ణ 29 సం, కార్పురం జానకి 35 సం లను అదుపులోకి తీసుకుని, విచారించగా కర్ణాటక మద్యంను కర్ణాటక రాష్ట్రం నుండి చిత్తూరు జిల్లాకు అక్రమంగా భారి ఎత్తున రవాణచేసి అక్రమ సంపాదన అర్జించినట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకొనుటకు కీలక పాత్ర పోషించిన చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుళ్ళాయప్ప, చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరెడ్డి, క్రైమ్ పార్టి సిబ్బందిని చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్ సిబ్బందిని డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి అభినందించారు.


స్వాధీనం చేసుకున్న, మద్యం, నిందితులను మీడియా ముందు హాజరు పరిచిన చిత్తూరు ఈస్ట్ తాలూకా పోలీసులు

# ప్రజలు జెండా ఎగరేస్తే అది పండగే

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండల కేంద్రం, సంతగేటు ముస్లిం కాలనీలో జనం కోసం జనసేన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న సతీమణి స్రవంతి రెడ్డి హాజరయ్యారు. జనసేన పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టోని అందజేస్తూ, వారితో మమేకమవుతూ ఆత్మీయంగా పలకరిస్తూ ప్రతి ఇంటిని దర్శించారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ అధికారులు జెండా ఎగరేస్తే అది ఆనవాయితీ, ప్రజలు జెండా ఎగరేస్తే అది పండగ అవుతుందని తెలిపారు. కానీ ప్రజలే జండా ఎగరేసే రోజు రావాలని, అది పవన్ కళ్యాణ్ కు మాత్రమే సాధ్యపడుతుందని ఉద్ఘాటించారు. మూడు వేల మంది కౌలు రైతులకు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున అందిస్తూ, వారి కుటుంబంలో ఉన్న పిల్లల పోషణ బాధ్యత కూడా తీసుకున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనని ఆయన సేవలను కొనియాడారు. పూర్వపు ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అడుగుజాడల్లో నడుస్తూ, ఈమధ్య కాలంలోనే ఆయన స్మృతి స్మారక వనానికి ఒక కోటి రూపాయలు విరాళం ఇచ్చిన మహానుభావులు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. ఈ దేశం కోసం అసువులు బాసిన స్వాతంత్రోద్యమ నాయకుల అడుగుజాడల్లో నడుస్తున్న ఏకైక భీమ్లా నాయక్ పవన్ కళ్యాణ్ అని తెలిపారు. ఇలాంటి గొప్ప నాయకుడిని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, అందరం కలిసికట్టుగా జనసేన తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రతి ఒక్కరికి వివరించారు. వైసీపీ పాలనలో నియోజక వర్గం అస్తవ్యస్తమయిందని, దీనిని సరి చేయాలంటే జనసేన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, అది పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమవుతుందని, నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి అని కార్వేటి నగర్ మండల ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు సెల్వి, ప్రధాన కార్యదర్శి రుద్ర, మండల బూత్ కన్వీనర్ మండి సురేష్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు మహేంద్ర, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, వెదురు కుప్పం ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, ప్రధాన కార్యదర్శి బెనర్జీ, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతేశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, జనసైనికులు పాల్గొన్నారు.





చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వైకాపా జడ్పీటీసీలు

## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన శ్రీకాళహస్తి నియోజకవర్గం జడ్పీటీసీలు

### అయోమయంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** పార్టీ కోసం, జగన్మోహన్ రెడ్డి కోసం బియ్యపు మధు రెడ్డి కోసం రాత్రి పగలు అహర్నిశలు కష్టపడి అత్యంత భారీ మెజార్టీతో ఎమ్మెల్యేని గెలిపించుకుంటే కేవలం డబ్బు మీద ఆకాంక్షతో లక్షలు డబ్బులు ఖర్చు పెట్టించి కడకు పదవులు పంచే సమయంలో ఆ పదవులకు కూడా రేటు గట్టి మనిషికి ఇంతనేనని నిర్ణయించి ధర జడ్పిటిసి పదవులను అంటగట్టారు. ఆస్తుల అమ్ముకొని మరి పదవుల పొందిన ఆ పదవులకు న్యాయం చేయలేక ప్రజలకు సమాధానం చెప్పలేక జడ్పిటిసిలు నిర్వీర్యం అయిపోయారు. ఆ పదవులకు న్యాయం చేయలేక ప్రజలకు సమాధానం చెప్పలేక రాబోవు ఎలక్షన్లలో ప్రజలు ముందర నిలవలేక బాధపడుతూ ఏ విధంగా ప్రజల దగ్గర పోవాలని ఆలోచనతో ఈ టిడిపి ప్రభుత్వం తరఫున మనమైతే న్యాయం చేయగలుగుతామో, మన పదవికి, మన స్థానానికి మన గ్రామానికి, మనం నమ్ముకున్న కార్యకర్తలకు అనే ఒక ఆలోచనతో టీడీపీ నేత బొజ్జల సుధీర్‌రెడ్డి నాయకత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు న్యాయం చేయగలుగుతామనే నమ్మకంతో విశ్వాసంతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు న్యాయం చేయగలడని విశ్వశించారు. శ్రీకాహస్తి నియోజకవర్గం జడ్పీటీసీలు. బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని ఆ పార్టీలోకి చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన తోట్టం బెడు జడ్పీటీసీ అరుణ, ఏర్పేడు జడ్పీటీసీ తిరుమలయ్య, శ్రీకాళహస్తి మండల జడ్పీటీసీ వెంకటసుబ్బారెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, హరి తదితరులు ఉన్నారు. దీంతో ఎమ్మెల్యే బియ్యపు మధు రెడ్డి అయోమయంలో పడినట్లు అయింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం జడ్పిటిసి సభ్యులందరూ కలిసి ఏక నిర్ణయంతో అందరూ కలిసి ప్రజలను ప్రజల ఆశయాలను నిలబెట్టడం కోసం అందరూ మూకుముడిగా ప్రజల తరఫున శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి ముందుగా ఆంధ్ర రాష్ట్రం కోసం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు.

## కాణిపాకం వరసిద్ధినికి వేలం పాటలో రూ: 84,45,400 లక్షల ఆదాయం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం. స్వయంభూ వరసిద్ది వినాయక స్వామి వారి పరిపాల నభవనం నందు బుధవారం జరిగిన బహిరంగ వేలం పాట, సీల్డు టెండర్లు, ఆన్లైన్ టెండర్లు ద్వారా 84, 45,400 లక్షలు రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో తెలిపారు. అందులో సెల్ ఫోన్లు, కెమెరాలు భద్రపరచు లైసెన్స్ హక్కులకు ఒక సంవత్సరం కాలపరిమితి రూ. 47,00,400, శివాలయం పార్కు పరిసరాల్లో నందు ఫోటోలు తీసుకొనే లైసెన్సు హక్కు ఒక సంవత్సరం కాల పరిమితి, రూ.4, 10,000 లక్షలు, పాలాభి షేకమునకు పాలు అమ్ము లైసెన్స్ హక్కు ఒక సంవత్సరం కాల పరిమితి రూ.9,15000 లక్షలు, ఆర్టీసీ బస్టాండ్ వద్ద బంకు నిర్వహించుకునే లైసెన్స్ హక్కు ఒక సంవత్సరం కాలపరిమితి, రూ:15 వేలు మొత్తం 84, 45,400 లక్షలు రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ .వెంకటే శు లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఈఓ రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, ఆలయ సూపర్ డెంట్ వాసు, ఏ సి ఆఫీస్ ఇన్ స్పెక్టర్ సుబ్రమణ్యం నాయుడు. పలువురు టెండర్ దారులు పాల్గొన్నారని వారువివరించారు.



# గంగమ్మను వేడుకోవడం తప్ప

**- దీనిని కూడా రాజకీయం చేయడం వైసీపీకి తగదు**
**- గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ ఆర్‌సి మునికృష్ణ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గతంలో ఎంపీ, కార్పొరేషన్, టౌన్ బ్యాంకు ఎన్నికలలో జరిగిన అవకతవకలు మళ్లీ జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని తిరుపతి గ్రామ దేవత గంగమ్మను వేడుకోవడం తప్ప..? ఆలయంలో ఎటువంటి రాజకీయం చేయలేదని, దీనిని కూడా వైసిపి నాయకులు తమ రాజకీయ స్వలాభం కోసం మీడియా ముందుకు వచ్చి మాట్లాడడం ఎంతవరకు సబవని గంగమ్మ ఆలయం మాజీ చైర్మన్ ఆర్ సి మునికృష్ణ ప్రశ్నించారు. బుధవారం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంగమ్మను వేడుకునేందుకు ఆలయానికి వెళితే అక్కడ తామేదో తప్పుగా వ్యవహరించామని ఆలయ చైర్మన్ కట్టా గోపి యాదవ్ మీడియా ముందుకు వచ్చి రాద్ధాంతం చేయడం తగదన్నారు. గంగమ్మ తనకెంతో ఇష్టమైన దైవమని, తమ కుటుంబంలో అక్కచెల్లెళ్లకు గంగమ్మ పేరుని పెట్టుకున్నామని, అంతటి భక్తి కలిగిన తమపై నిందల మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తిరుపతి గ్రామ దేవతగా గంగమ్మ కు ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు ఉందని, ఏళ్ల చరిత్ర గంగమ్మ ను ఎవరికీ తెలియకుండా తవ్వి తీసి పక్కన పెట్టడంలో ఆంతర్యం ఏమని ప్రశ్నించారు. ఆలయాలు నిర్మాణం చేపట్టాలంటే విగ్రహాలు తొలగించాల్సిన అవసరం లేదని, తిరుపతి పుట్టకముందే గ్రామ దేవతగా ఉన్న అమ్మవారిని తొలగించి నూతన ఆలయాన్ని నిర్మించడం భక్తులను మనోభావాలను వైసీపీ దెబ్బతీసింది అన్నారు. ఆలయ పునర్నిర్మాణం పేరుతో వందల కోట్లు వసూలు చేసి దోచుకున్నారని, దోచుకున్న సొమ్మును కాజేసి చనిపోయిన ఈవో పై నిందల మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అలాగే ఆలయ నిర్మాణం కోసం విరాళాలు పలకపై లిఖించాలన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం తీసుకున్న విరాళాలు వసూలు చేసిన సొమ్ములను ఎక్కడా కూడా పలకపై ముద్రించలేదని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో తాము పాలకి మండలి చైర్మన్ గా ఉన్నప్పుడు, కోటి పది లక్షలతో గంగమ్మకు తయారుచేసిన ముఖ కవచాన్ని అమ్మవారికి ధరించడం లేదని, కేవలం టిడిపి హయాంలో చేసిందని రాజకీయ కక్షతోనే అమ్మవారికి తాము చేసిన ముఖకవచాన్ని అలంకరించడం లేదన్నారు. తమ హయాంలో గ్రామ దేవత గంగజాతరను ఎంతో భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించామని, కానీ నేడు భక్తులు అమ్మవారిని మొక్కుకునేందుకు ఆలయానికి ముఖం చాటేస్తున్నారని, ఆలయంలో వీరు చేసే పనులు వల్ల స్థానిక ప్రజలు ఎవరు ఆలయానికి వచ్చేదే లేదన్నారు. కానీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన జాతరలో కోట్ల రూపాయలు దుబారా ఖర్చు చేశారని ఆరోపించారు. నగరంలోని ప్రజలు ఆలయానికి రావాలంటే భయభ్రాంతులకు గురవే విధంగా ప్రస్తుత పాలకమండలి వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. ఆలయంలో దాదాపు 52 లక్షల మాయమయ్యాయని అధికారులు తెలిపారని ఆయన పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని చనిపోయిన ఈవో నుంచి వసూలు చేయాలనుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తిరుపతిలో వైఎస్ఆర్సిపినాయకులు దాదాపు 34 వేల దొంగ ఓట్లు నమోదు చేశారని, దీనిపై అమ్మవారిని వేడుకున్నామన్నారు. అమ్మవారి జాతరకు లక్షల్లో ఖర్చు అవుతుందని, కానీ వైసిపి పాలక మండలి కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పుకోవడం ఏమిటని ఆయన వ్యాఖ్యానించారు. రానున్న మే నెలలో జాతర జరపాలని కానీ ఇంతవరకు ఆలయ నిర్మాణ పనులు పూర్తి కాకపోవడం బాధాకరమన్నారు. భక్తులు సౌకర్యార్థం జాతరలోగా భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ పాలకమండలి సభ్యులు రాజయ్య, గంజిసుధాకర్‌రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, నాయకులు ముని, జగన్నాథం, సుబ్బు యాదవ్, నాగ ప్రతాప్, పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయంలో వైభవంగా సామూహిక అక్షరభ్యాసం







**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామి వారి ఆస్థాన మండపం లో (వసంత పంచమి) సరస్వతి దేవి జన్మదినం పూర్వదినాన్ని పురస్కరించు కొని బుధవారం సామూహిక అక్షర బ్యాసం కార్యక్రమం వైభంగా జరిగింది. ఈమేరకు ప్రధాన ఆలయం నుంచి సిద్ది బుద్ది సమేత శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని, సరస్వతి దేవి అమ్మవారిని ఆస్థాన మండపంలో ఉంచి ప్రత్యేక పూజలు,సరస్వతి యాగం నిర్వహించారు. ఈ సామూహిక అక్షరాబ్యాసం సరస్వతి పూజ కార్యక్రమంలో 635 మంది కుటుంబ సభ్యులు పాల్గొని అక్షర బ్యాసం నిర్వహించడం జరిగింది. ప్రధాసంగా ఈ అక్షర బ్యాసంలో ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో అక్షరాలను దిద్దించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ సూపర్ డెంట్ కోదండ పాణి, ఆలయ సూపర్ డెంట్ వాసు అర్చకులు, వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సెక్టోరల్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలి

### : ఈఆర్ఓ నిషాంత్ రెడ్డి

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని సెక్టోరల్ అధికారులకు చంద్రగిరి ఈఆర్వో ఆర్డీవో తిరుపతి నిశాంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం సమీక్ష నిర్వహించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ నిర్వహణకు ముందు తర్వాత చేపట్టాల్సిన ఎన్నికల విధులపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సెక్టరల్ అధికారులు విధులు నిర్వర్తించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టరల్ అధికారులు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాలర్ గేహిణిరెడ్డి జన్మదిన వేడుకలు

### పేదలకు అన్నదానం చేసిన దివాకర్ రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త డాలర్స్ గ్రూప్ చైర్మన్ సి.దివాకర్ రెడ్డి కుమార్తె గేహిణి రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరాజ స్వామి గుడి ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద బుధవారం బారీగా ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పేదలకు అన్నదానం పంపిణీ చేశారు. ముందుగా ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దివారకర్ రెడ్డి, తన కుమార్తె గేహిణి రెడ్డితో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు వెయ్యి మంది పేదలకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కుమార్తె పుట్టిన రోజు వేడుకలు ఆర్భాటం లేకుండా పేదలకు కడుపునిండా భోజనం పెట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే వారి నివాసంలో కేకును కట్ చేసి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు దివాకర్ రెడ్డి, స్నేహితులు అభిమానులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం, చియ్యవరంలో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు.మరో 2 నెలలలో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మకండి.

బియ్యపు శ్రీవాణి రెడ్డికి తట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రమణ్యం, ఎంపీటీసీ వేమాలయ, వెంకటేష్, పెద్ద వెంకటేష్, కోటి ,మునికృష్ణ, చిన్న, అలంకారయ్య, పెంచలయ్య, నరసింహులు,కోవి చంద్రయ్య నాయుడు, ఢిల్లీ, తంగేళ్లపాలెం పిఏసిఎస్ చైర్మన్ మణి నాయుడు, ప్రభాకర్ ,మోహన్ ,రంగయ్య, చెంచురామిరెడ్డి ,వెంకటసుబ్బయ్య, నెలవల్లి ప్రసాద్ ,తిరుపాల్, శ్రీనివాసులు ,వెంకటరమణారెడ్డి, వీరరాఘవ స్వామి, మండల నాయకులు, కార్యకర్తకు పాల్గొన్నారు.



పలమనేరులో అట్టహాసంగా

## 4వ విడత వై.యస్.ఆర్ ఆసరా



**పలమనేరు పట్టణంలో 4 వ విడత ద్వారా 6,732 మంది ఎస్ హెచ్ జి లకు రూ.7,71,47,602 ల పంపిణీ**

**ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి**

**కుప్పం నియోజకవర్గం నకు హంద్రీ నీవా ద్వారా నీరు అందిస్తాం రాజంపేట ఎంపి మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్.**

**నియోజకవర్గం లోని ప్రతి గడపకు వెళ్ళి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నాం...పలమనేరు ఎమ్మెల్యే**

**పలమనేరు మేజర్ న్యూస్...**పలమనేరు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నారని రాజంపేట ఎంపి మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి తెలిపారు. బుధవారం పలమనేరు పట్టణంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన 4 విడత వై.యస్.ఆర్ ఆసరా కార్యక్రమమునకు ముఖ్య అతిథి గా రాజంపేట ఎంపి విచ్చేయగా.. చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప, ఎం ఎల్ సి భరత్, పలమనేరు ఎం ఎల్ ఏ వెంకటె గౌడ లు లబ్ధిదారులకు మెగా చెక్కును పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మహిళలను ఉద్దేశించి రాజంపేట ఎంపి మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రంలో ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ద్వాక్రా అక్కచెల్లెమ్మల అప్పులను 4 విడతలలో తిరిగి చెల్లిస్తామని చెప్పి వై.యస్.ఆర్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి వంద శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డిదే అని తెలిపారు. గృహ నిర్మాణానికి తోడ్పడుతున్నామన్నారుహంద్రీ-నీవా కాలువ ద్వారా కుప్పం నియోజక వర్గం కు నీరు అందించడం జరుగుతుందన్నారు. చిత్తూరు యం పి. యం.యన్ రెడెప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల సంక్షేమం కొరకు నవరత్నాల ద్వారా పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్య విధానాలలో సమూల మార్పులు తీసుకువచ్చి పేద ప్రజలకు కార్పొరేట్ తరహాలో విద్య, వైద్యం ఉచితంగా అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేరుస్తున్నరన్నారు. అక్కచెల్లెమ్మాలను ఆర్థికంగా ఆదుకుని వారి కుటు

పలమనేరు ఎమ్మెల్యే వెంకటెగౌడ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ద్వాక్రా మహిళలను ఋణ విముక్తులను చేసే దిశగా అడుగులు వేసి వై.యస్.ఆర్ ఆసరా ద్వారా 4 విడతలలో ద్వాక్రా రుణాలను చెల్లిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు,కుప్పం మున్సిపల్ ఛైర్మన్లు చాముండేశ్వరి, డా.సుధీర్, పలమనేరు మున్సిపల్ వైస్ ఛైర్మన్లు రవి, గుల్జార్, పలమనేరు ఆర్డిఓ మనోజ్ రెడ్డి, కమిషనర్ రమణారెడ్డి, మెప్మా పిడి రాధమ్మ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా వసంత పంచమి

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో సర్వ జగత్తుకు జ్ఞానాన్ని ప్రసాదించే చదువుల తల్లి సరస్వతీ దేవి పుట్టిన రోజు వసంత పంచమి వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి వసంత ఋతువు ప్రారంభాన్ని సూచిస్తుందని, పురాణ విశ్వాసాల ప్రకారం జ్ఞానానికి అధిదేవత అయిన సరస్వతీ దేవి వసంత పంచమి రోజున అవతరించారన్నారు. ఈ పవిత్రమైన రోజున సరస్వతీ దేవిని పూజించడం వలన విద్యాప్రాప్తి లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సరస్వతీ దేవి కృప విద్యార్థుల మార్గాన్ని, జ్ఞానం, ప్రేరణ కళాత్మకతతో ప్రకాశింపజేయబడుతుందన్నారు. మేధో ప్రయాణంలో అడ్డంకులను అధిగమించి కొత్త శిఖరాలను చేరుకునే శక్తిని అందిస్తుందని, రాబోయే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో జే ఈ వో వీరబ్రహ్మం నిర్దేశించిన వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. మేధో సమృద్ధి మరియు కళాత్మక సాఫల్యతతో నిండిన ఉజ్వల భవిష్యత్తు వైపు సరస్వతీ దేవి అనుగ్రహం మిమ్మల్ని నడిపించాలని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాక్షించారు. విద్యార్థులు సరస్వతీ దేవి దగ్గర పుస్తకాలు, పెన్నులు, పరీక్షల సామాగ్రిని ఉంచి సరస్వతీ దేవి అష్టోత్తర శత నామావళి పఠించి, పూజలు చేసి అధ్యాపకుల ఆశీర్వచనాలు స్వీకరించారు. ముందుగా ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి. ప్రియవర్ధన బాబు, వై.గంగాధర్ రావు, కే. కృష్ణ కిశోర్, డా.కే.వి. రమణమ్మ, డా.వాసుదేవులు నాయుడు, డా.సి.ఎల్.చెన్నా రెడ్డి, డా.వి.ప్రసన్న లక్ష్మీ, కే. సోమశేఖర్, పి. జి. లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరైన ఎన్ జి ఓ రెవిన్యూ సిబ్బంది

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**గత ఐదేళ్లుగా ఉద్యోగ సమస్య పరిష్కారంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ఉద్యోగ వర్గాలు చాలా అసంతృప్తితో ఉన్నాయి.ఇంతకాలం సహకరించాం.మా సహనాన్ని ఈ ప్రభుత్వం తేలికగా చూస్తోంది.మా సహనం నశించింది.ఇక ఉద్యమ బాట తప్పదని ప్రభుత్వం ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించారు.ప్రస్తుత ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టి ఐదేళ్లు పూర్తికావస్తోంది.ఈ ఐదేళ్లలో ప్రభుత్వానికి రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు,కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి ప్రభుత్వానికి పాలన,పాలనేతర అంశాలలో సంపూర్ణంగా సహకరించామన్నారు.ముఖ్యంగా ఉద్యోగులకు హక్కుగా రావలసిన డి ఎ బకాయిలను గత ఐదేళ్లలో ఒక్క డీఎ బకాయి కూడా ఉద్యోగుల ఖాతాలో జమ చేయలేదన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతభత్యాల కోసం ప్రకటించే పి ఆర్ సి లో కూడా ఉద్యోగులకు అన్యాయం చేసిన చరిత్ర స్వాతంత్రానంతరం ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు.ప్రతి పి ఆర్ సి లోను సాధారణంగా జీతభత్యాల పెంపు ఉంటుందన్నారు.కానీ ఈ ప్రభుత్వం మాత్రం పెంచకపోగా తగ్గించిందని వివరించారు. రాష్ట్రంలోని ఉద్యోగులు,పెన్షనర్లు, ఉపాధ్యాయులకు వలసిన బకాయిల సొమ్ము సుమారు 25 వేల కోట్ల రూపాయలు పైబడి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉందన్నారు.తమ కుటుంబ అవసరాల కోసం ఉద్యోగులు లోన్స్ పెడితే తమకు సమయానికి డబ్బు చేతికందటం లేదని వివరించారు.ఇటువంటి దుస్థితి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొన్న చరిత్ర గతంలో ఇప్పుడు లేదన్నారు.తమ డబ్బులకు ట్రస్టీగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించడం బాధాకరమన్నారు.ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయులు తమ ఆరోగ్య అవసరాల కోసం ప్రతినెల చెలిస్తున్న వైద్య బీమా డబ్బులు సైతం ప్రభుత్వం ఆసుపత్రుల ఖాతాలకు జమ చేయకపోవడంతో ఆస్పత్రి యాజమాన్యాలు తమ అనారోగ్య సమస్యల సమయంలో వైద్యం చేసేందుకు నిరాకరిస్తున్నాయన్నారు.డిఏ తదితర బకాయిలు ఒక్కో ఉద్యోగికి కనీసం మూడు నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు.సరెండర్ లీవ్ ల సొమ్ములు కూడా ప్రభుత్వం తన వద్దే ఉంచుకొని గత మూడు సంవత్సరాలుగా చెల్లించకుండా ఉద్యోగులను ఇబ్బంది పెడుతోంద న్నారు.8 వేల కోట్లకు పైగా సరెండర్ లీవుల డబ్బులు ప్రభుత్వం వద్ద ఉన్నాయన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలని ప్రభుత్వానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశామ న్నారు.ఈ అంశంలో ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సంవత్సరాలు గడుస్తున్నాయే తప్ప ఒక్క ఉద్యోగికి కూడా బకాయిలు చెల్లించలేదన్నారు.ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం వెయ్యి కోట్ల పైగా సొమ్ము గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ కి ఉద్యోగులు చెల్లిస్తున్నప్పటికీ, సుమారు పదివేల కోట్ల మూలధనం ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ, ప్రభుత్వానికి ఒక్క పైసా కంట్రీబ్యూషన్ లేకపోయినప్పటికీ.ఏపీజీఎల్ఐ రుణాలు గాని, రిటైర్ అయితే చెల్లించడం గాని,చనిపోతే చెల్లించడం కానీ జరగటం లేదన్నారు.ఇంతకుమించి నా విషయం ఏమిటంటే గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ కు సంబంధించిన పోర్టల్ కూడా గత ఆరునెలల కాలంగా మూసివేయటం సోచినీయమని,దీనివల్ల కనీసం లోన్లుగానే కొత్త బాండ్లు గాని రిటైర్మెంట్ విషయంలో గానీ అప్లికేషన్ పెట్టుకోడానికి కూడా సదుపాయం లేదనే తెలిపారు.రిటైరైన ఉద్యోగికి జిపిఎఫ్ సొమ్ము కూడా చెల్లించక పోవడం వల్ల రిటైర్ అయిన ఉద్యోగులు తమ తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితులను అధిగమించలేక తీవ్ర సమస్యలు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిల విషయం ఒక అంశం అయితే, ప్రతినెల నిర్ణీత సమయానికి జీతాలు, పెన్షన్ వచ్చే పరిస్థితి లేదన్నారు.కేంద్రం ప్రతి 6 నెలలకు కొత్త డీఎ ప్రకటిస్తుంటే,రాష్ట్రప్రభుత్వం కనీసం




పాత డిఏలను కూడా ఉద్యోగులకు చెల్లించలేక పోతోందన్నారు.సి పి ఎస్ కు ఉద్యోగుల నుంచి 10% మినహాయిస్తున్న ప్రభుత్వం, మరియొక 10 శాతం తమ వాటా కింద చెల్లించాలని,ఈ రెండిటినీ ప్రాన్ ఎకౌంట్కి జత చేయాల్సింది ఉండగా,కనీసం సిపిఎస్ ఉద్యోగులు కడుతున్న 10% అమౌంట్ను కూడా సంవత్సర కాలముగా మాత్రం జమ చేయడం లేదన్నారు.సిపిఎస్ రద్దు చేసి,ఓపిఎస్ పునరుద్ధరిస్తారని మాట ఇచ్చిన ప్రభుత్వం దానికి కట్టుబడక పోవటం శోచనీయమని చెప్పారు.12వ పిఆర్సికి కమిషనర్ను అపాయింట్ చేసినప్పటికీ గత ఎనిమిది నెలలుగా ఒక్క అడుగు కూడా ముందుకు పడని పరిస్థితి ఏర్పడింది అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటీరియర్ (ఐఆర్)రిలీఫ్ ను వెంటనే చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు.అని బొప్పన లలిత్ కుమార్ తెలియజేసిన విషయం విధితమే.అందుకు మద్దతుగా వరదయ్యపాలెం రెవిన్యూ కార్యక్రమం లోని ఎన్ జి ఓ లు నల్ల బ్యాడ్జిలు ధరించి,విధులకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వేణుగోపాల్,వీఆర్వోలు మధుసూదన్ రావు,రజనీ కుమార్,మాధవి,జూనియర్ అసిస్టెంట్ దీప్తి,బా లాజీ,సబార్డినేట్ ప్రమీలమ్మ,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నిజం గెలవాలి..



## నారా భువనేశ్వరి పర్యటన దృశ్యమాలిక















## ఇంటి స్థలాలకై ఆర్‌డివో కార్యాలయం వద్ద మహిళల ధర్నా

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** ఇంటి స్థలాలకోసం ఆర్ డి వో కార్యాలయం వద్ద బుధవారం మహిళల ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి తిరుపతి సిటీ సిపిఐ యం యల్ లిబరేషన్ కార్యదర్శి బి.బాలకృష్ణ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి నిరుపేదలు ఇళ్ళ స్థలాలకై ఎదురు చూస్తూనే ఉన్నారని,ప్రభుత్వం పథకాల పేరుతో మహిళలను మోసగిస్తూ వస్తుందని,ఇంటి స్థలాలు, ఇండ్లు లేని పేదలు లెక్క లేనంత మంది ఇప్పటికి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిరు పేదలకు ఇళ్ళ స్థలాలు,ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తే ఆందోళనా కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తదనంతరం ఆర్ డి వోకి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలే ఐప్వా జిల్లా కన్వీనర్ బి.సుజాత,నాయకులు మలార్,రేవతి,లావణ్య,లక్ష్మి, షబానా,హేమ, ఎఐసిసిటియు జిల్లా నాయకులు బాబు నాయక్,వెంకట్రమణ నాయక్, రామయ్య, అంజి, కార్యకర్తలు ఇలియాజ్, రఫీ,రెడ్డెప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వీరసైనికులకు ఘన నివాళులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జమ్ము కాశ్మీర్ లోని పుల్వామా ప్రాంతంలో భారతీయ సైనికులపై జరిగిన దాడిలో వీరమరణం పొందిన దేశ వీరసైనికులకు బుధవారం %ఝ% విశ్వవిద్యాలయంలోని భారతమాత విగ్రహం ముందు కులపతులు జిఎస్సార్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమాశ్రీ, వేదాంత విభాగం అధ్యక్షులు సతీష కె.ఎస్, సాహిత్య విభాగ ఆచార్యులు డాక్టర్ బలిచక్రవర్తి, ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. విసి ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా దేశభక్తిని కలిగి, దేశం సంరక్షణకు, భారతమాత సంరక్షణకు దేశభక్తి కలిగి ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఆచార్యులు డా.టి.శివకుమార్,
అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అకాల మరణం చెందిన హెడ్ కానిస్టేబుల్ కొండూరు చలపతి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా అలిపిరి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్-672, కొండూరు చలపతి జనవరి 17వ తేదిన అనారోగ్యం కారణంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారు. సదరు దివంగత హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూతనిస్తూ జిల్లా పోలీసు సంక్షేమ నిధి నుండి ఐఆర్ ఫండ్: ఒక లక్ష రూపాయలు, విడో ఫండ్: 50వేల రూపాయలు, ఫ్లాగ్ ఫండ్: 25 వేల రూపాయలను జిల్లా ఎస్పీ మంజూరు చేశారు. సంబంధిత రూ.1,75,000ల 3 చెక్కులను తిరుపతి జిల్లా ఎస్పి మలిక గర్గ్ దివంగత హెడ్ కానిస్టేబుల్-672, కొండూరు చలపతి గారి సతీమణి కి బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో అందజేసారు. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాన్ని కూడా ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం కల్పిస్తుందని ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన వెంకట్రావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి మరియు నూతన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## రాజకీయాల కోసం ఆలయాలను భ్రష్టుపట్టించకండి : గ్రూప్ ఆలయాల చైర్మన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తెలుగు దేశం పార్టీ నేతలు ఆలయాలను వాడుకుంటూ ఆలయాలను భ్రష్టుపట్టించే విధానాన్ని మానుకోవాలని తిరుపతి గ్రూప్ ఆలయాల చైర్మన్లు హితవు పలికారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, వెశాలమ్మ ఆలయ చైర్మన్ కొత్తపల్లి విజయ్ కుమార్, అంకాలమ్మ ఆలయ చైర్మన్ ఎస్. లక్ష్మయ్య, శ్రీతాళ్లపాలక పెద్ద సంగమ్మ ఆలయ చైర్మన్ సద్దా బాబుయాదవ్ మాట్లాడారు. వందేళ్ల చరిత్ర కలిగిన తిరుపతి నగర పరిధిలోని ఆలయాలు శిధిలావస్థకు చేరుతుందదాన్ని గుర్తించిన ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి రాతి కట్టడాలతో ఆలయ పునర్నిర్మాణాలు చేయిస్తూ భావితరాలకు ఈ ఆలయాల సంపదను అందించడానికి విశేష కృషి చేస్తున్నారన్నారు. దీన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్ష టీడీపీ నేతలు విమర్శలు చేస్తూ బురదజల్లే ప్రయత్నాలకు పాల్పడడం దుర్మారమన్నారు. మూడేళ్ల కొకసారి ఆడిట్ చేస్తాన్న విషయం కూడా తెలియని గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ ఆర్సీ.మునికృష్ణ గంగమ్మ



ఆలయం గురించి విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎంతో మంది కాళ్లు పట్టుకుని కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ ఎన్నియ్యారన్న విషయం గుర్తించుకోవాలని, వాస్తవాలను విస్మరించి అవాస్తవులతో విమర్శలు చేస్తూ మభ్యపెట్టే మానుకోవాలని హితవు పలికారు. లేని పక్షంలో ఆయన నిజస్వరూపం బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గంగమ్మ ఆలయ కమిటీ సభ్యుడు వెంకటేశ్వరరావు, కుమార్, జయప్రకాష్, శారదమ్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా పోరు ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -రాష్ట్ర కార్యదర్శి, ప్రజాపోరు జిల్లా కన్వీనర్ ఎస్.మునిసుబ్రమణ్యం పిలుపు

**తిరుపతి రెవిన్యూ మేజర్ న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత భారతీయ జనతా పార్టీ నాయకులపై ఉందని ప్రజాపోరు జిల్లా కన్వీనర్



మునిసుబ్రమణ్యం స్పష్టం చేశారు. ఈనెల 21 నుంచి 29వ తేదీ వరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు చేపడుతున్న ప్రజాపోరు కార్యక్రమం నేపథ్యంలో తిరుపతి జిల్లా కన్వీనర్ మునిసుబ్రహ్మణ్యం అధ్యక్షతన తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రస్థావించడం, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల లబ్దిదారులను గుర్తించి వారితో మాట్లడి కార్యక్రమాలను చెపట్టాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ ఎస్ ఆర్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రజాపోరు కోకన్వీనర్ నరేంద్ర రెడ్డి, ఎస్సి మోర్చా తిరుపతి జిల్లా అధ్యక్షులు, ప్రజాపోరు కో కన్వీనర్ మునికృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్సులు వరప్రసాద్, బీడీ బాలాజీ,పెనుబాలా చంద్రశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**శాంతిపురం మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో వైభవంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించరు.ఈ కార్యక్రమం మొదట ప్రార్థనతో ప్రారంభం కాగా తర్వాత సరస్వతి పూజ, గోపూజతో ముగించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాలయ చైర్మన్ గోపాల్ అగర్వాల్ మరియు రేణు అగర్వాల్ ఈ కార్యక్రమంలో పాల్గొని వసంత పంచమి యొక్క గొప్పతనాన్ని మరియు వసంత ఋతువు ఆరంభానికి గుర్తుగా సరస్వతీ దేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థులకు ఎంతో శుభసూచకం అని విద్యార్థులకు తెలియజేసి దీవెనలను ఇచ్చారు . విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ విద్యాలయ జాయింట్ కరస్పాండెంట్ రాధాకృష్ణన్ వసంత పంచమి యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు .ఈ కార్యక్రమంలో భాగంగా సరస్వతీ పూజ విద్యాలయ పురోహితులు వెంకటసుబ్బయ్య నిర్వహించి విద్యార్థులందరినీ ఆశీర్వదించారు. ఈ



కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది మరియు ప్రతి ఒక్కరూ శుభసూచక మైన పసుపు రంగు దుస్తులతో విచ్చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సంస్కృతి వర్సిటీలో సరస్వతీ పూజ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** వసంత పంచమి పర్వదినాన్ని సందర్భంగా బుధవారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీ లో సరస్వతీ పూజా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి విచ్చేసి సరస్వతీ పూజను చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా భక్తి శ్రద్ధలతో సరస్వతీ పూజ చేసి ఆశీర్వాదాలు పొందాలని సూచించారు. అందరి పైన సరస్వతీ దేవి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయం ఇంకా అభివృద్ధిలో ఉన్నత స్థితికి చేరుకోవాలని సరస్వతి దేని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి సరస్వతి దేవి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ లైబ్రరీ డిప్యూటీ లైబ్రేరియన్ డాక్టర్ వసంత్ అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థుల పాల్గొన్నారు.

